95 NEWS
ప్రతిక్షణం ప్రజాక్షేమం కోసం
ఎలక్ట్రానిక్ మీడియా
తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్

# 95 న్యూస్ పేపర్

ఎడిటర్ :ఎస్ కె. సిరాజుల్

సంపుటి 02 సంచిక 170

ఆదివారం,ఆగస్ట్ 10,2025 పేజీలు:8 వెల 2రూ.




## తెలంగాణలో రూ.80 వేల కోట్ల పెట్టుబడులకు ఎన్టీపీసీ సిద్ధం



హైదరాబాద్: తెలంగాణలో రూ.80వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) సంసిద్ధత వ్యక్తం చేసింది. ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్ సింగ్ బృందం శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసింది. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో పెట్టుబడులు పెట్టనున్నట్లు వివరించింది. సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు ఎన్టీపీసీ సుముఖత తెలిపింది. రాష్ట్రంలో 6,700 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ఉత్పత్తికి అవకాశం ఉందని సీఎంకు ఎన్టీపీసీ బృందం తెలిపింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అన్ని విధాలా సహకరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

### సీఎం రేవంత్‌రెడ్డికి రాఖీలు కట్టిన మహిళా మంత్రులు



హైదరాబాద్: రక్షాబంధన్ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మహిళా మంత్రులు రాఖీలు కట్టారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పార్టీ నేతలు తదితరులు సీఎంకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తదితరులకు మంత్రి సీతక్క రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు.

## ప్రధాని మోదీకి రాఖీ కట్టిన చిన్నారులు



ప్రధాని నరేంద్రమోదీ రక్షా బంధన్ వేడుకలను విద్యార్థులు, ఆధ్యాత్మిక సంస్థ బ్రహ్మకుమారి సభ్యులతో కలిసి జరుపుకొన్నారు. దిల్లీలోని ప్రధాని నివాసంలో శనివారం ఉదయం 7 గంటల సమయంలో పలువురు విద్యార్థులు, బ్రహ్మకుమారి సభ్యులు మోదీ కి రాఖీ కట్టారు. అనంతరం మోదీ వారితో కొంతసేపు సరదాగా ముచ్చటించారు. ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. గతేడాది కూడా ప్రధాని ఇలాగే స్కూల్ విద్యార్థినులతో రాఖీ కట్టించుకున్న సంగతి తెలిసిందే.అంతకుముందు రాఖీ పండుగను పురస్కరించుకొని దేశ ప్రజలకు మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. "సోదర సోదరీమణుల మధ్య అపరిమిత ప్రేమకు ప్రతీక ఈ రక్షా బంధన్. ఈ పండుగ మీ బంధాలను మరింత తీపికరంగా చేయాలని, ఆప్యాయత, సామరస్య భావాలను బలోపేతం చేయాలని, ప్రజంతా ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా" అంటూ మోదీ ఎక్స్‌లో పోస్టు చేశారు.

### కేసీఆర్‌కు రాఖీ కట్టిన సోదరీమణులు..



హైదరాబాద్ : ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ చీఫ్, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆయన సోదరీమణులు రాఖీ కట్టారు. అక్కాచెల్లెళ్లు కలిసి కేసీఆర్‌కు హారతి పట్టి, రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి ఆశీర్వదించారు. ఈ రాఖీ వేడుకల్లో కేసీఆర్ సతీమణి శోభ, అక్కలు లక్ష్మీబాయి, జయమ్మ, చెల్లెలు వినోదమ్మ పాల్గొన్నారు.

### హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం



హైదరాబాద్: నగర వాసులను వరుణుడు వదలడం లేదు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం మళ్లీ మొదలైంది. ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ తదితర ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. మరికొన్ని గంటల్లో ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. ఎల్బీనగర్, ఉప్పల్, ఓయూ పరిసరప్రాంత ప్రజలను ఈ మేరకు అప్రమత్తం చేశారు.

# ఆర్టీసీ సిబ్బంది పని తీరు అద్భుతం: మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్: రాఖీ పండగ సందర్భంగా ఆర్టీసీ సిబ్బంది అద్భుతంగా పని చేశారని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. గతేడాది రాఖీ పండగ సందర్భంగా ఒక్క రోజే 63 లక్షల మందిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసినట్లు గుర్తు చేసుకున్నారు. గత రాఖీకి మూడు రోజుల్లో రికార్డు స్థాయిలో 1.77 కోట్ల మంది ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగించారన్నారు. ఈసారి కూడా అదే రీతిలో సిబ్బంది పని చేశారని మంత్రి పేర్కొన్నారు. సోదరభావానికి ప్రతీకైన రాఖీ పండగను త్యాగం చేసి.. నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వహించారని ప్రశంసించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మహాలక్ష్మి పథకాన్ని మహిళలు వినియోగించుకుంటూ.. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి తమ స్వగ్రామంలోని సోదరుల దగ్గరికి వెళ్లి రాఖీలు కట్టారంటూ.. వారందరికీ అభినందనలు తెలిపారు.




### కేంద్ర ఎన్నికల సంఘాన్ని భాజపా జేబులో పెట్టుకొని తిరుగుతోంది: మహేశ్‌కుమార్ గౌడ్




హైదరాబాద్: ఏఐసీసీ ఆదేశాల మేరకే జనహిత పాదయాత్ర చేస్తున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ పాదయాత్రకు పెద్దఎత్తున స్పందన వచ్చిందన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు.

2లో

### పాక్‌కు చెందిన 5 యుద్ధ విమానాలు కూల్చేశాం: ఆపరేషన్ సిందూర్‌పై ఐఏఎఫ్ చీఫ్



బెంగళూరు: పహల్గాం దాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు భారత్ గట్టి దెబ్బకొట్టింది. మన సైన్యం జరిపిన మెరుపుదాడులతో శత్రు సేనల స్థావరాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. ఈ ఆపరేషన్‌పై తాజాగా వాయు సేనాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ మాట్లాడుతూ కీలక విషయాలను వెల్లడించారు. 'సిందూర్ ' సమయంలో పాక్‌కు చెందిన ఐదు యుద్ధ విమానాలను మన సైన్యం కూల్చేసినట్లు తెలిపారు. దాయాది వాయుసేన సామర్థ్యానికి జరిగిన నష్టంపై భారత్ ప్రకటన చేయడం ఇదే తొలిసారి. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన వివరాలను పంచుకున్నారు. "పక్కా ప్రణాళికతో ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించాం. అది చాలా హై-టెక్ యుద్ధం. కేవలం 80-90 గంటల్లోనే మా లక్ష్యాల్లో చాలావరకు సాధించాం. యుద్ధం ఇలాగే కొనసాగితే.. భారీ మూల్యం తప్పదని వారికి (పాక్) అర్థమైంది.

2లో

### ఫోన్ ట్యాపింగ్ చేయలేదని కేటీఆర్ ప్రమాణం చేయగలరా..?

**బండి సంజయ్ సవాల్**



2లో

# సంపాదకీయం

## చరితార్థుడైన చరిత్రకారుడు

మహాత్మాగాంధీకి నలుగురు కుమారులు ఉన్నారు. ప్రథమ, ద్వితీయ పుత్రులు హరిలాల్, మణిలాల్‌ను ఆయన వేధించారు. మూడో తనయుడు రామ్‌దాస్ పట్ల ఆదరభావంతో ఉండేవారు. కనిష్ఠ కుమారుడు దేవదాస్ జన్మించేనాటికి బిడ్డల పట్ల మరింతగా ఆప్యాయతానురాగాలు చూపే తండ్రిగా పరిణతి పొందారు. చిన్నారి దేవో తల్లి కస్తూరిబాకు బాగా ప్రేమాస్పదుడైన బిడ్డ. మృదుస్వభావి అయిన దేవదాస్ ఆశ్రమ జీవితంలో బాగా ఒదిగిపోయారు. పెద్దవాడవుతున్న కొద్దీ తండ్రి చెప్పిన పనులన్నీ మారు మాట్లాడకుండా నిర్వర్తించేవారు. నూలు వడికేవారు, దక్షిణ భారతీయులకు హిందీ బోధించేవారు.

ఒక సందర్భంలో మాత్రం తండ్రిని దేవదాస్ ధిక్కరించారు. గాంధీ సన్నిహిత సహచరుడు, రాజాజీగా సుప్రసిద్ధుడైన సి.రాజగోపాలాచారి కుమార్తె లక్ష్మితో దేవదాస్ ప్రేమలో పడ్డారు. వారి ప్రేమను గాంధీ, రాజాజీ ఇరువురూ వ్యతిరేకించారు. బిడ్డల ప్రేమను పరీక్షించేందుకు ఐదు సంవత్సరాల పాటు పరస్పరం మాట్లాడుకోకూడదని, ఉత్తరాలు సైతం రాసుకోకూడదని దేవదాస్, లక్ష్మిలను వారి తండ్రులు ఆదేశించారు. యువ ప్రేమికులు ఐదేళ్ల పాటు తమ తండ్రుల ఆదేశాన్ని ఓర్పుతో పాటించారు. నిషిద్ధకాలం పూర్తయిన తరువాత వివాహం చేసుకున్నారు. హిందుస్థాన్ టైమ్స్‌లో పాత్రికేయుడుగా దేవదాస్ చేరారు. ఢిల్లీలో దేవదాస్, లక్ష్మి కొత్త జీవితాన్ని ప్రారంభించారు. ఈ నగరంలోనే వారి నలుగురు బిడ్డలు జన్మించారు. 1934లో తార, 1935లో రాజ్‌మోహన్, 1937లో రామచంద్ర, 1945లో గోపాల్ కృష్ణ పుట్టారు. గాంధీ కుమారుడు రాజాజీ కుమార్తెను వివాహం చేసుకున్న వైనం నా మనసులో చిన్ననాటి నుంచీ నిలిచిపోయింది. దేవదాస్%–%లక్ష్మి ప్రేమ గాథ భారతదేశ మధ్యతరగతి ప్రజలలో విస్తృతంగా ప్రసిద్ధి పొందింది. వారి ప్రేమాయణం నా తల్లిదండ్రులకు కూడా స్ఫూర్తినిచ్చింది. నా తల్లిదండ్రులు సైతం తమ వివాహానికి ఇరువురి కుటుంబాల అనుమతికై ఐదేళ్లు వేచివున్నారు.

దేవదాస్, లక్ష్మీ గాంధీల సంతానం నలుగురితోను పరిచయం కలగడం, స్నేహ బంధం ఏర్పడడం, నా మేధో వ్యాసంగాలను వారు ప్రభావితం చేయడం నా జీవిత మహద్భాగ్యంగా భావిస్తున్నాను. వీరిలో నాకు తొలుత పరిచయమయింది తాత్త్వికుడు రామచంద్ర గాంధీ. నా మేనమామలు చదివిన సెయింట్ స్టీఫెన్ కళాశాలలోనే ఆయన విద్యాభ్యాసం జరిగింది. అయితే నాకు బాగా పరిచితుడు, సన్నిహితుడు ఆ నలుగురిలో కడగొట్టు వాడయిన గోపాల్‌కృష్ణ. 1980ల్లో మేమిరువురమూ ఢిల్లీలో పనిచేస్తుండగా మా స్నేహం ప్రారంభమయింది. గోపాల్ గృహంలోనే ఆయన అక్క తారతో నేను మొదట సమావేశమయ్యాను. ఖాదీ వ్యవహారాలపై ఆమె సాధికారిక పరిశోధనలు నిర్వహించారు. తల్లిదండ్రుల మాతృభాషలతో పాటు హిందీ, బెంగాలీ, ఇటాలియన్, ఇంగ్లీష్ మొదలైన భాషలలో కూడా ఆమెకు అద్వితీయ పాండిత్యమున్నది. గోపాల్‌కృష్ణే తన పెద్ద సోదరుడు రాజ్‌మోహన్‌ను నాకు పరిచయం చేశారు. ఈ ఆగస్టు 7న రాజ్ 90వ వసంతంలోకి ప్రవేశించారు. ఈ ప్రశంసా వ్యాసానికి ఆయన పుట్టినరోజు ఒక సంతోషకరమైన సాకు. 1990లో నేను మొట్టమొదటసారి రాజ్‌మోహన్‌ను కలుసుకున్నప్పుడు ఆయన ఒక పార్లమెంటరీ ఎన్నికలో పోటీ చేసి ఓడిపోయారు. 1989లో అమేథీ లోక్‌సభా నియోజకవర్గంలో ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీపై ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా రాజ్‌మోహన్ పోటీ చేశారు. ఆ ఎన్నిక అస్లీ గాంధీ, నక్లీ గాంధీ మధ్య పోటీగా దేశవ్యాప్తంగా సుప్రసిద్ధమయింది. రాజ్‌మోహన్ మహాత్ముడికి స్వయాన మనవడు. రాజీవ్‌కు గాంధీ పేరు యాదృచ్ఛికంగా వచ్చింది (పార్సీ మతస్తుడు అయిన రాజీవ్ తండ్రి ఫిరోజ్‌గాంధీ పేరును వాస్తవంగా 'ఘాండీ' అని ఉచ్చరిస్తారు). సమున్నత నైతిక, మేధో వ్యక్తి వ్యక్తిత్వమున్న రాజ్‌మోహన్‌కు సిరిసంపదలు లేవు. సహజంగానే నెహ్రూ కుటుంబానికి కంచుకోట అయిన అమేథీలో ఆయన పరాజయం పాలయ్యారు. అయితే ఆ సార్వత్రిక ఎన్నికల్లో రాజీవ్ పార్టీ ఓడిపోయింది. విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ ప్రధానమంత్రి అయ్యారు. రాజీవ్‌కు గట్టి పోటీనిచ్చినందుకుగాను రాజ్‌మోహన్‌కు రాజ్యసభ సభ్యత్వం లభించింది.

చూపరులను ఇట్టే ఆకట్టుకునే వ్యక్తి రాజ్‌మోహన్. చాలా నెమ్మదిగా, మృదువుగా జాగ్రత్తగా మాట్లాడతారు. అయితే సోదరుడు రామచంద్రకు ఉన్న వాగ్ధాటి ఆయనకు లేదు. తమ్ముడిలోని కొంటె హాస్యమూ అన్నలో తక్కువే. రాజ్‌మోహన్‌తో పరిచయమైన వెంటనే ఆయనలో అపారమైన ప్రభావశీలత ఉన్నదని నాకు అర్థమయింది. అప్పటికే నేను ఆయన రాసిన రాజాజీ, పటేల్‌ల జీవితచరిత్రలు చదివాను. వాటి మేధో నైశిత్యం, నిష్పాక్షికత నన్ను ప్రగాఢంగా ప్రభావితం చేశాయి. రాజ్‌మోహన్ తొలుత 'హిమ్మత్' అనే మ్యాగజైన్‌కు ఎడిటర్‌గా ఉండేవారు. ఉదారవాద విలువలను నిర్భయంగా సమర్థించేవారు. ఎమర్జెన్సీలో అనేక ఒత్తిళ్లకు తట్టుకుని నిలబడిన ఆ పత్రిక ఆ తరవాత ఆర్థికవనరుల కొరతతో మూతపడింది. తదనంతర కాలంలో ప్రధానస్రవంతి మీడియాలో సుప్రసిద్ధులు అయిన పాత్రికేయులు, రచయితలు తొలుత రాజ్‌మోహన్ మార్గదర్శకత్వంలోనే శిక్షణ పొందారు.

రాజ్‌మోహన్‌కు నన్ను గోపాల్ పరిచయం చేసిన తరువాత నేను నేరుగా ఆయనను కలిసి మాటా మంతీ జరపడం ప్రారంభించాను. రాజ్‌తో ప్రతి సమావేశమూ మన దేశ చరిత్రపై నాకు కొత్త అంతర్ దృష్టులను సమకూర్చింది. ముఖ్యంగా స్వాతంత్ర్యోద్యమంపై నా పరిజ్ఞానాన్ని ప్రగాఢమూ విస్తృతమూ చేసింది. భారత్ ప్రజాస్వామ్య, బహుళత్వ భవిష్యత్తు గురించి మేము కలతచెందేవాళ్లం. అనేక సంవత్సరాలుగా నేను ఆయనతో ఢిల్లీ, బెంగళూరు, పంచగని, ఈస్ట్ లాన్సింగ్ (మిషిగాన్)లో వివిధ విషయాలపై విస్తృతంగా సంభాషణలు జరుపుతున్నాను. రాజ్ పుస్తకాలు, వ్యాసాలు శ్రద్ధగా చదువుతున్నాను. అవి నాలో కొత్త ఆలోచనలను పురిగొల్పాయి. ఇన్ని సంవత్సరాల మా స్నేహంలో నేను ఆయనతో ఒకే ఒక్కసారి విభేదించాను. ఇప్పుడు దాని గురించి ప్రస్తావించనవసరంలేని చాలా చిన్న విషయమది. మహాత్మాగాంధీ కంటే జవహర్‌లాల్ నెహ్రూను అమితంగా అభిమానించే కుటుంబంలో నేను పెరిగాను. భారతీయ పర్యావరణవాదంపై యువ పరిశోధకుడుగా నెహ్రూ పట్ల ఒక నిర్దిష్ట విమర్శనాత్మక దృక్పథం నాలో ఏర్పడింది. ఆయన ప్రభుత్వం అనుసరించిన ఆర్థికాభివృద్ధి నమూనా దేశ పర్యావరణ సుస్థిరతకు హానికరంగా పరిణమించడమే నెహ్రూపై నా వైఖరిని ప్రభావితం చేసింది. పర్యావరణవాదులు అయిన ఆ నాటి నా స్నేహితులు పలువురు మన మొదటి ప్రధానమంత్రిని తీవ్రంగా విమర్శిస్తుండేవారు. రాజ్‌మోహన్ ప్రభావం లేకపోతే నేనూ వారితో ఏకీభవించి ఉండేవాడినేమో? ఆర్థిక విధానం విషయమై గాంధీతో నెహ్రూ మౌలికంగా విభేదించినప్పటికీ మహాత్ముడికి న్యాయసమ్మతమైన వారసుడు నెహ్రూనే అని రాజ్‌మోహన్ తన పుస్తకం The Good Boatman'లో సహేతుకంగా వాదించారు. మహాత్ముని అనుయాయులు అందరిలోనూ నెహ్రూ మాత్రమే గాంధీ సమ్మిళిత దృక్పథాన్ని బాగా అర్థం చేసుకుని అమలుపరిచారని రాజ్ పేర్కొన్నారు. మహాత్ముడి వలే నెహ్రూ కూడా ముస్లింల విశ్వాసం పొందిన హిందువు, స్త్రీలకు సమానహక్కుల కోసం పోరాడిన నాయకుడు, దక్షిణ భారతావనిలో సమస్త ప్రజల గౌరవాదరాలను పొందిన ఉత్తర భారతావని నాయకుడు. నెహ్రూకు ఉన్న ఇటువంటి విశిష్టత మహాత్ముని ఇతర ఆంతరంగికుల– రాజాజీ, మౌలానా ఆజాద్, రాజేంద్ర ప్రసాద్, కృపలానీ, సర్దార్ పటేల్ –లో ఎవరికీ లేదు. అరుదైన నైతిక, రాజకీయ లక్షణాలు మూర్తీభవించిన నేత నెహ్రూ మాత్రమే. గాంధీ హత్యతో హతాశులైన నెహ్రూ, పటేల్‌లు తమ వ్యక్తిగత, తాత్త్విక దృక్పథాలలో విభేదాలను విస్మరించి భారత్ ఏకీకరణకు, భారతీయుల సమైక్యతకు ఎలా కృషిచేశారో రాజ్‌మోహన్ తన పుస్తకంలో విపులంగా వివరించారు.రాజ్‌మోహన్, రామచంద్రగాంధీ ఇరువురూ మహాత్ముడికి మనవళ్లే కాకుండా గాంధీ విద్వజ్ఞులు. ముఖాముఖి సంభాషణల్లోను, సభల్లో శ్రోతగాను రాము మాటలు వినడం ఒక మేధో నిమగ్న అనుభవం. ఋషితుల్యుడైన భారతీయ దార్శనికుడులా మౌఖిక సంప్రదాయంలో ఆయన వాణి వివేకవంతమైన ఆలోచనలను పురిగొల్పుతుంది. ఆయన సోదరుడు రాజ్‌మోహన్ రచనల్లో ఎటువంటి హాస్యోక్తులూ ఉండవు. అయితే అనుభావిక వివరాలు పుష్కలంగా ఉంటాయి. నిశితమైన అభిప్రాయాలు ఉంటాయి. విడివిడిగాను, సంయుక్తంగానూ ఈ సోదరులిరువురూ గాంధీ గురించి, భారతదేశం గురించీ నాకు చాలా విలువైన విషయాలు బోధించారు.చివరగా రాజ్‌మోహన్‌కు సంబంధించిన, బహుశా, ఆయనకూ తెలియని ఒక చిన్న విలువైన విషయంతో ఈ వ్యాసాన్ని ముగిస్తాను.

## పోకిరీల బెండు తీస్తున్న షీటీమ్స్




ఆడాళ్ల జోలికి వస్తే తోలు తీస్తామంటున్నారు హైదరాబాద్ షీ టీమ్స్. నిత్యం పబ్లిక్ ప్లేసుల్లో మారు వేషాల్లో గస్తీ కాస్తూ ఆకతాయిలను అదుపులోకి తీసుకుంటున్నారు. తాజాగా మహిళలను పబ్లిక్ ప్రదేశాల్లో వేధించిన 33 మందిని సైబరాబాద్ షీ టీమ్స్ అరెస్ట్ చేశాయి. ఆగస్టు 3 నుంచి 8వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్‌లో ఈ అరెస్టులు జరిగాయి. వివిధ సోర్సుల ద్వారా మహిళల నుంచి వచ్చిన 25 ఫిర్యాదులకు షీ టీమ్స్ తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాయి. అంతే కాకుండా, కాపురంలో విబేధాలతో సతమతం అవుతున్న 21 జంటలకు ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లలో కూర్చోబెట్టి మాట్లాడి, సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేశారు. జూలై నెలలో మాత్రమే షీ టీమ్స్ 49మందిని అరెస్ట్ చేశారు. 48 పెట్టీ కేసులు నమోదు చేసి, అందరికీ కౌన్సెలింగ్ ఇచ్చారు. మహిళా బాధితుల నుంచి 30 ఫిర్యాదులు అందుకుని.. వాటిపై తక్షణ చర్యలు చేపట్టారు. మహిళలు, బాలికల భద్రత కోసం 64 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సైబరాబాద్ ఉమెన చిల్డ్రన్ సేఫ్టీ వింగ్‌లో 5 కౌన్సెలింగ్ సెషన్లు కూడా ఏర్పాటు చేశారు. సైబరాబాద్ షీ టీమ్స్ 24 గంటలూ అప్రమత్తంగా ఉంటూ.. మహిళల భద్రత కోసం కట్టుబడి ఉన్నాయని అధికారులు వివరించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా మహిళలు నిరభ్యంతరంగా షీ టీమ్స్‌ను సంప్రదించాలని.. కోరితే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## సింహాచలం వరాహా లక్ష్మీనరసింహస్వామి ఆభరణాల తనిఖీ





సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆభరణాలను ఫైవ్‌మాన్ కమిటీ సభ్యులు తనిఖీలు చేస్తున్నారు. గత ఏడాది కడప ప్రాంతానికి చెందిన ప్రభాకరాచారి అప్పన్న భక్తులు సమర్పించిన రజిత, స్వర్ణ ఆభరణాల తూనికల్లో తేడాలున్నాయని, కొన్ని ఆభరణాలు మాయమయ్యాయని, వాటి నిజాలు నిగ్గు తేల్చాలని దేవదాయశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి దేవదాయశాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ కె.సుబ్బారావు విచారణకు ఆదేశించారు. ఈ మేరకు దేవదాయశాఖ జ్యువలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ పల్లం రాజు ఈ ఏడాది జనవరి 17, 18 తేదీల్లో రికార్డులను పరిశీలించా రు. ఆలయం, పద్మనిధి, ట్రెజరీలో ఆభరణాలను తూనికలు వేసి రికార్డులను సిద్ధం చేశారు. కానీ ఆభరణ ప్రదర్శనశాలలోని వస్తువులు తనిఖీ చేయలేదు. ఈ నేపథ్యంలో ప్రక్రియను పూర్తిచేయాలని విజయనగరం మాన్సాస్, అరసవల్లి దేవస్థానం ఈఓ ప్రసాద్ చైర్మన్‌గా ఫైవ్‌మాన్ కమిటీని నియమించారు. ఈ మేరకు ఫైవ్‌మాన్ కమిటీ శనివారం ఆభరణాలు తనిఖీలు చేపట్టారు.

## బిహార్ ఓటమి ఊహించే ఈసీపై రాహుల్ విమర్శలు: కేంద్రమంత్రి




సాంబ (జమ్మూకశ్మీర్): త్వరలో జరగబోయే బిహార్ ఎన్నికల్లో ఓటమిని ముందుగానే ఊహించిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేస్తున్నారని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ విమర్శించారు. ఈసీ, భాజపా కుమ్మక్కయ్యాయంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎవరికైనా అన్యాయం జరిగిందని భావిస్తే వారు సుప్రీంకోర్టును ఆశ్రయించొచ్చని సూచించారు. ఈసీ అఫిడవిట్ సమర్పించమని అడిగితే పార్లమెంట్‌లో ప్రమాణం చేశానని రాహుల్ గాంధీ తప్పించుకుంటున్నారని విమర్శించారు.లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ సీట్లు వచ్చాయని కేంద్రమంత్రి గుర్తుచేశారు. అప్పట్లో ఈసీని కొనియాడారని, అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు తగ్గడంతో ఈసీని తప్పుబడుతున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీ ఆరోపణల్లో నిజం లేదని, ఎన్నికల సంఘం పారదర్శకంగా పనిచేస్తోందన్నారు. రాబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తప్పదని ఊహించి ముందుగానే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పాక్‌లో తలదాచుకున్న ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడమే 'ఆపరేషన్ సిందూర్' ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఆపరేషన్ కొనసాగుతుందన్నారు. కాల్పుల విరమణ, టారిఫ్‌ల విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యల గురించి మాట్లాడుతూ.. 144 కోట్ల పౌరుల ప్రయోజనాలే తనకు ముఖ్యమని ఇప్పటికే ప్రధాని మోదీ స్పష్టంచేశారన్న అంశాన్ని ప్రతాప్ రావ్ జాదవ్ గుర్తుచేశారు.

## ఎన్నికలు సజావుగా జరిగితే వైకాపా గెలవదు: ప్రత్తిపాటి



కడప: ఎన్నికలు సజావుగా జరిగితే పులివెందులలో వైకాపా గెలవదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఈ నెల 12న జరగనున్న ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పులివెందులలో గతంలో ఎప్పుడూ స్వేచ్ఛగా ఓటేసే పరిస్థితి లేదన్నారు. రౌడీ మూకలను తరమికొట్టేందుకు పులివెందుల ప్రజలు సిద్ధమయ్యారన్నారు. ప్రజాసంక్షేమం, రాష్ట్రాభివృద్ధిలో దేశానికే చంద్రబాబు రోల్‌మోడల్ అని, సూపర్–6 పథకాలు దేశానికే మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ చేయలేదని కేటీఆర్ ప్రమాణం చేయగలరా..?

మొదటిపేజీ తరువాయి

కరీంనగర్: ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకూ చర్యలు లేవని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. "భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీలు సహకరించుకుంటున్నాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో రాధాకిషన్ రావు వాంగ్మూలంలో కేసీఆర్ పేరు చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని కవిత కూడా అన్నారు. ఆమెకు కూడా లీగల్ నోటీసులు ఇస్తారా..? తండ్రి, తాతా పేరు చెప్పుకొని నేను రాజకీయాల్లోకి రాలేదు. ఫోన్ ట్యాపింగ్ చేయలేదని కేటీఆర్ ప్రమాణం చేయగలరా..? కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నా.. నేను నా కుటుంబం వచ్చి దేవుడి ముందు ప్రమాణం చేస్తాం. సొంత పార్టీ నేతలపైనే కేసీఆర్‌కు నమ్మకం లేదు. అప్పట్లో మంత్రులు, ఎమ్మెల్యేల ఫోన్లు ట్యాప్ చేశారు" అని బండి సంజయ్ అన్నారు.

## కేంద్ర ఎన్నికల సంఘాన్ని భాజపా జేబులో పెట్టుకొని తిరుగుతోంది: మహేశ్‌కుమార్ గౌడ్

మొదటిపేజీ తరువాయి

ప్రతినెల కొన్ని నియోజకవర్గాల్లో జనహిత పాదయాత్ర చేస్తానన్నారు. ఈ నెల చివరి వారంలో దీనికి రెండో దశ ఉంటుందని పేర్కొన్నారు. అనివార్య కారణాల వల్ల దిల్లీ ధర్నాకు ఖర్గే, రాహుల్ గాంధీ రాలేకపోయారని తెలిపారు.

"కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏఐసీసీ పరిశీలన చేస్తోంది. కొండా మురళి వ్యవహారం త్వరలో ముగిసిపోతుంది. అనిరుద్‌రెడ్డికి షోకాజ్ నోటీసు ఇచ్చారు.. వివరణ కూడా తీసుకున్నాం. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. బీసీల కోరిక న్యాయబద్ధమైనది. ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయి.భాజపా మిత్రపక్షాలపై 3.5 శాతం మాత్రమే ఈడీ కేసులున్నాయి. మిగిలిన 96.5 శాతం విపక్షాలపైనే ఉన్నాయి. కేంద్ర ఎన్నికల సంఘాన్ని భాజపా జేబులో పెట్టుకొని తిరుగుతోంది. అవినీతి అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం పద్ధతి ప్రకారం ముందుకు పోతుంది. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్‌పై సమగ్రంగా చర్చించి ముందకు వెళ్తాం. బండి సంజయ్ ఆరోపణలు అర్థరహితంగా ఉన్నాయి" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

## పాక్‌కు చెందిన 5 యుద్ధ విమానాలు కూల్చేశాం: ఆపరేషన్ సిందూర్‌పై ఐఏఎఫ్ చీఫ్

మొదటిపేజీ తరువాయి

అందుకే కాళ్ల బేరానికి వచ్చారు. చర్చలు జరుపుదామని సందేశమిచ్చారు. మేం దానికి అంగీకరించాం" అని ఏపీ సింగ్ తెలిపారు.

"ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు చెందిన కనీసం ఐదు యుద్ధ విమానాలను కూల్చేశాం. మరో పెద్ద విమానాన్ని కూడా ధ్వంసం చేశాం. మన సైన్యం దాడి చేసిన పాక్ ప్రధాన ఎయిర్‌ఫీల్డ్‌లలో షహబాజ్ జకోబాబాద్ స్థావరం ఒకటి. అక్కడ ఎఫ్–16 హ్యాంగర్ ఉంది. మన సైన్యం దాడితో అది సగానికి పైగా దెబ్బతింది. అక్కడ కొన్ని యుద్ధ విమానాలు ఉన్నాయని, అవి తీవ్రంగా దెబ్బతిన్నాయని మేం అంచనాకు వచ్చాం. ఆపరేషన్ సమయంలో మన గగనతల రక్షణ వ్యవస్థ, ఎస్–400 క్షిపణి వ్యవస్థ సమర్థంగా పనిచేశాయి" అని ఎయిర్ చీఫ్ మార్షల్ వివరించారు.

## రాహుల్ ఆరోపణలపై ఈసీ దర్యాప్తు చేయాలి : శరద్ పవార్



కేంద్ర ఎన్నికల సంఘం పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో చేసిన ఆరోపణలపై ఎన్సీపీ (ఎస్పీ) అధ్యక్షుడు శరద్ పవార్ స్పందించారు. ఓట్ల దొంగతనంపై రాహుల్ ఇచ్చిన ప్రజెంటేషన్ గురించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అగ్రనేత సరైన ఆధారాలతోనే ఎన్నికల కమిషన్‌ను ప్రశ్నిస్తున్నారన్నారు. ఈవిషయాన్ని పరిశీలించి దర్యాప్తు చేయాల్సిన బాధ్యత ఈసీపై ఉందన్నారు. మహారాష్ట్రలో ఎన్నికలకు ముందు ప్రతిపక్ష మహావికాస్ అఘాడి మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా రాహుల్ అడిగే ప్రశ్నలకు ఈసీ సమాధానం చెప్పి తీరాలని అన్నారు.

ఇండియా కూటమి నేతలకు రాహుల్ ఏర్పాటుచేసిన ప్రజెంటేషన్ కార్యక్రమానికి హాజరైన శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే చివరి వరసలో కూర్చోవడాన్ని కూడా భాజపా వివాదంగా మార్చాలని చూస్తోందని మండిపడ్డారు. ప్రజెంటేషన్ సమయంలో టీవీ స్క్రీన్ సరిగ్గా కనిపిస్తుందనే ఆలోచనతో తాను, ఫరూఖ్ అబ్దుల్లా, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కూడా వెనక వరుసలోనే కూర్చున్నామని అన్నారు. ఇందులో వివాదం చేసే విషయం ఏముందని ప్రశ్నించారు. మరోవైపు సెప్టెంబర్ 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికపై ఇండియా కూటమి నేతలు ఇంకా ఓ అభిప్రాయానికి రాలేదని వెల్లడించారు.

భాజపా కూటమితో కలిసే ప్రసక్తే లేదు

మహారాష్ట్ర రాజకీయాల్లో పవార్, ఠాక్రేల పేర్లకు ఉన్న ప్రాధాన్యం గురించి తెలిసిందే. ఇటీవల ఠాక్రే సోదరులు తిరిగి కలుసుకున్నట్లే.. ఎన్సీపీ (ఎస్పీ) అధ్యక్షుడు శరద్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) అధినేత అజిత్ పవార్‌తో చేతులు కలపనున్నారని వార్తలు వస్తున్నాయి. ఇటీవల ముంబయిలో పవార్ కుటుంబానికి సంబంధించిన కార్యక్రమంలో ఇరువురు నేతలు కలిసి పాల్గొనడంతో ఈ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై శరద్ పవార్ స్పందిస్తూ.. అవన్నీ తప్పుడు ప్రచారాలని తోసిపుచ్చారు. భాజపా నేతృత్వంలోని కూటమికి తాను ఎప్పటికీ మద్దతివ్వనని స్పష్టం చేశారు.

# అంబర్పేట్ ఆకాష్ నగర్ లో ఉచిత ఆరోగ్య శిబిరం ERA గ్రూప్ తరపున సేవా కార్యక్రమం









**అంబర్పేట్, ఆగస్టు 9 (95 న్యూస్)**
అంబర్పేట్ ఆకాష్ నగర్ గఫ్ఫార్ యా మస్జిద్ ప్రాంగణంలో ఈ రోజు ఉచిత ఆరోగ్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ERA గ్రూప్ డైరెక్టర్ ముబాషిర్ అహ్మద్ సారథ్యంలో, అల్-షిఫా క్లినిక్ మరియు నాంపల్లి కేర్ హాస్పిటల్స్ సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టబడింది. అల్-షిఫా క్లినిక్ 2వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు స్థానికులు మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఉచిత వైద్య సేవలు పొందారు. డాక్టర్ ఎస్.ఎం.ఏ. సమీ, డాక్టర్ సయ్యద్ మీరాన్ మరియు డాక్టర్ సయ్యద్ యుమ్నిల్ తమ వైద్య సేవలతో ప్రజలకు సహాయం అందించారు. రక్తపోటు పరీక్ష, ఈసిజి, రాండమ్ బ్లడ్ షుగర్ టెస్ట్, బరువు పరీక్ష వంటి సేవలు మరియు ఉచిత వైద్య సలహా ఈ శిబిరంలో అందించబడింది. స్థానికులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, ERA గ్రూప్ డైరెక్టర్ ముబాషిర్ అహ్మద్ మరియు వారి బృందం ప్రజల ఆరోగ్య పరిరక్షణలో చేస్తున్న కృషి ప్రశంసనీయం అని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింత కొనసాగించాలని వారు కోరుకున్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆదివాసి బిడ్డలు.

మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి కొత్తపేట గ్రామంలో కొమరం భీం విగ్రహానికి పూలమాలలు సత్కరించి ఆదివాసి బిడ్డలు ఆ తదనంతరం దొర పటేల్ తో జెండాను ఆవిష్కరించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా బయ్యారం మండల ఆదివాసి బిడ్డలు కొత్తపేట కరెంట్ ఆఫీస్ నుండి కొమ్ము డాన్సులు ఆటలు పాటలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఆదివాసి బిడ్డలు ఏజెన్సీలో అగ్రకుల నాయకులతో ఎంతో అవస్థలకు గురవుతున్నారని మన హక్కుల సాధనకై మనమే పోరాడాలని అన్నారు ఇల్లందు నియోజకవర్గంలో ఆదివాసి జాతి కోసం అందరం కృషి చేయాలని మన జాతి అభివృద్ధి కోసం కొమురం భీం పోరాటం చేశారని గుర్తు చేసుకున్నారు. ఆదివాసి బిడ్డలందరూ ఒక్కటై








మన హక్కుల కోసం మనమే పోరాటం చేయాలని కొముురం భీం ఆశయాలను సాధించాలన్నారు. భారీ ఎత్తున ఆదివాసి బిడ్డలందరూ ర్యాలీగా బయలుదేరి ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండలంలోని అన్ని గ్రామాల నుండి ఆదివాసి బిడ్డలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదివాసీ నాయకులు వర్స ప్రకాష్ అలెం కృష్ణ సనప సోమేశ్ మాజీ సర్పంచ్ పులుసం రమేష్ నాయకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యూనివర్సిటీ ప్రొఫెసర్ పాల్గొన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

**అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కృషితో మాదారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నర్సింలు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.**



**95 న్యూస్/పరిగి:**
పరిగి మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన పొగాకు వీరేశం ,బండి గోపాల్ లకు సీఎం సహాయక నిధి చెక్కులను అందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ నర్సింలు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది గ్రామానికి వచ్చిన తర్వాత ఆసుపత్రి ఖర్చులను ఎమ్మెల్యే టీ.రామ్మోహన్ రెడ్డి సహకారంతో మంజూరు చేయడం జరిగిందని అన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ పార్టీలకు అతీతంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు.సీఎం సహాయక నిధి చెక్కు అనారోగ్యానికి గురైన నిరుపేదలకు వరం లాంటిది అని తెలిపారు.

## ఆదివాసీల హక్కులు, రక్షణకై పోరాడుదాం.

- **ఖనిజ దోపిడి కోసం అడవుల నుండి ఆదివాసీలను వెల్లగొట్టె ప్రభుత్వ కుట్రలను ఖండించండి.**




మహబూబాబాద్ జిల్లా లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ పోరాట దినోత్సవం పార్టీ జిల్లా నాయకులు సిద్దబోయిన జీవన్ అధ్యక్షతన మహబూబాబాద్ పట్టణం లో గల పార్టీ ఆఫీసు లో సదస్సు,కొమరం భీం విగ్రహం వరకు ర్యాలీ జరిగింది. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య పాల్గొని మాట్లాడుతూ ఈరోజు ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ ఆదివాసీ దినం జరుపుతున్నారు. ఆదివాసీలు ప్రపంచంలో అడవులలో క్రూరమృగాల మధ్యన వేల సంవత్సరాలుగా జీవిస్తున్నారు. పోడు వ్యవసాయం,కొండ వ్యవసాయం చేసుకుంటూ ఆదివాసీలు జీవనం సాగిస్తున్నారు,ఆదివాసీలకు రాజ్యాంగం కొన్ని హక్కులు కల్పించింది. పేసా చట్టం,అటవీ హక్కులచట్టం,1/70 చట్టం తో పాటు మరికొన్ని హక్కులను కల్పించింది,కానీ నేడు ప్రభుత్వాలు ఆదివాసీలకు రక్షణగా వుండాల్సిన ప్రభుత్వాలు ఆదివాసీ చట్టాలను,హక్కులను తుంగలో తొక్కి ఆదివాసీలను అడవుల నుండి వెల్లగొట్టే కుట్రలు చేస్తుంది. ఆదివాసీలు జీవిస్తున్న అటవీ ప్రాంతాలలో 46 రకాలకు పైగా అనేక ఖనిజ సంపదలు ఉన్నాయి,ఈ ఖనిజ సంపదలను కార్పొరేట్ శక్తులకు, పారిశ్రామిక వేత్తలకు, అప్పనంగా కట్టబెట్టడం కోసం కుట్రలు చేస్తుంది. ఇందులో భాగంగానే ఆదివాసీలకు,వాళ్ళ హక్కులకి రక్షణగా వున్న విప్లవ కారులను అనిచి వేస్తుంది. ఆపరేషన్ కాగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం మధ్య భారతంలో ఆదివాసీలపై, వాళ్లకు అండగా ఉన్న విప్లవకారులపై పార మిలటరీ బలగాలతో దాడులు కొనసాగిస్తూ భూటకపు ఎన్ కౌంటర్ పేరుతో నిర్ధాక్షణ్యంగా కాల్చి చంపుతున్నారు అన్నారు. దేశంలో మేదావులు సైతం ఆపరేషన్ కగారుని ఆపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టి ఆదివాసీలపై, దాడులు కొనసాగిస్తుందన్నారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా ఆలోచించి ఆదివాసీల చట్టాలను, హక్కులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈకార్యక్రమంలో పార్టీ, ప్రజాసంఘాల జిల్లా, మండల నాయకులు అరెం కోటమ్మ,

## ఘనంగా ఆదివాసీ ప్రపంచ దినోత్సవ సంబరాలు

కొత్తగూడ మండలంలోని ఆదివాసి గ్రామాలలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు కొత్తగూడలో ఆ సంఘం మండల అధ్యక్షులు కొముురం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన మహావీరుడు కొమరం భీమ్ అని కొని ఆడారు కొమరం భీమ్ చూపించిన మార్గంలో పయనించి ఆదివాసీల హక్కులను కాపాడుకోవాలని వారు ఈ సందర్భంగా అన్నారు మండలంలోని కొమరం





భీమ్ విగ్రహానికి పలువురు ఆదివాసి నాయకులు పూలమాలు వేసి సాంప్రదాయ నృత్యాలతో డోలు సప్పులతో ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆదివాసి జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు పాల్గొని ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేశారు ప్రపంచఆదివాసి దినోత్సవం సందర్భంగా మండలంలోని గోపాలపురం ముస్మి ఇంకా అనేక గ్రామాలలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరుపుకున్నారు

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

దమ్మపేట మండల ప్రధాన కేంద్రంలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా అశ్వారావుపేట సీఐ నాగరాజు మార్కెట్ కమిటీ ఛైర్మెన్ వాసం రాణి శ్రీను పాల్గొని జండా ఆవిష్కరణ చేసారు. అలాగే మాజీ శాసన సభ్యులు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు మ్మట్లాడుతూ ఆదివాసులు ఐక్యంగా ఉండి హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆదివాసి ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు కొర్సా వెంకటేష్ దొర, తెల్లం రామారావు దొర, గడ్డం వెంకటేష్, రావుల శ్రీనివాసరావు,బండారు సూర్యనారాయణ, తంబళ్ల రవి, వాడే వీరాస్వామి మాట్లాడుతూ జీ వో నెంబర్ 3 పటిష్టంగా అమలు చేయాలనీ, 1/70 చట్టాన్ని అమలు చేయాలని, ఆదివాసి దినోత్సవం రోజున సెలవు ప్రకటించాలని, ఆదివాసి దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరటం కరిగింది ఈ కార్యక్రమం లో మాజీ ఏం పి పి సోయం ప్రసాద్,మాజీ జెడ్పిసి సున్నం నాగమణి ఏ ఏం సి వైస్ ఛైర్మెన్ కొయ్యల అచ్చుతరావు ఆదివాసి సంఘాల ఐక్యవేదిక నాయకులు కుంజా చినబాబు,సోయం వీరభద్రం,సున్నం శ్రీను,పర్సిక మారేష్, తాళ్ళ దుర్గయ్య, ఆళ్ళ జంగం,తాటి చందర్ రావు, గుళ్ల రాంబాబు, అప్పిరెడ్డి వెంకన్న బాబు,చాప నాగరాజు,కట్టం ఏర్రప్ప, కుర్సం చిన్నారాజులు, తదితరులు పాల్గొన్నారు.




## వెంకటాపురంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

సోదర అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను వెంకటాపురం మండలంలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అక్కాచెల్లెళ్లు తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించుకుని తమ అనురాగాన్ని చాటుకున్నారు. ఉదయం నుంచే పండుగ వాతావరణం నెలకొంది. ఇళ్లు, దేవాలయాలు సందడిగా మారాయి. సోదరుల క్షేమాన్ని, శ్రేయస్సును కోరుతూ సోదరీమణులు రాఖీలు కట్టారు. సోదరులు తమ సోదరీమణులకు బహుమతులు ఇచ్చి, వారికి అండగా ఉంటామని వాగ్దానం చేశారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలోనూ రాఖీల విక్రయాలు జోరుగా సాగాయి. ఈ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని సంతోషంగా గడిపారు. ఈ పండుగ సందర్భంగా సోదర, సోదరీమణుల మధ్య అనుబంధం మరింత బలపడింది.



## గుండెపోటు తో సునీల్ మృతి

మహబూబాబాద్ జిల్లా: కొత్తగూడ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన 35 సంవత్సరాల యువకుడుగుండెపోటుతో మరణించడం జరిగింది. కొత్తగూడ మండల కేంద్రంలో మోటార్ సైకిల్ మెకానిక్ గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్న ఆ యువకుడు గుండెపోటుతో మరణించడం వల్ల ఆ కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోయినట్లు అయింది మరణించిన సునీల్ కు భార్య కూతురు కుమారుడు ఉన్నారు వీరితోపాటు వృద్ధాప్యంలో ఉన్న తల్లి తండ్రి ఉన్నారు నిరుపేదైన సునీల్ బైక్ మెకానిక్ కార్మికునిగా పనిచేస్తూ మరణించారు వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు



## రాఖీ పండుగ సోదరి,సోదరుల మధ్య అనుబంధానికి ప్రతీక.

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి రాఖీ కట్టిన తోబుట్టువులు సుస్మిత,సురేఖ మరియు వైస్ మాజీ వైస్ ఎంపిపి మౌనిక హరిక్రిష్ణ గౌడ్. రాఖీ పండుగ సోదరి,సోదరుల మధ్య అనుబంధానికి ప్రతీకని,సోదరీమణులు తమ సోదరుల మణికట్టుకు రాఖీ కట్టి వారికి అంత మంచి జరగాలని భగవంతుని కోరుకుంటారన్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.రాఖీ పండుగ సందర్భంగా ఎమ్మెల్సి కార్యాలయం షాద్ నగర్ లో ఫరూక్నగర్ మండల మాజీ వైస్ ఎంపీపీ మౌనికహరిక్రిష్ణ గౌడ్ మరియు నవీన్ రెడ్డి సోదరిమణులు నివాసములో సురేఖ,సుస్మిత ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి రాఖీ కట్టి అంత మంచి జరగాలని కోరుకున్నారు. సందర్భంగా ఉమ్మడి పాలమూరు మరియు షాద్నగర్ నియోజకవర్గ అక్కా చెల్లెలందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి.





## అన్న చెల్లెలల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

రాఖీ పండగను పురస్కరించుకొని శనివారం మండల వ్యాప్తంగా అన్న చెల్లెల్లు రాఖీలు కట్టి వారి ప్రేమను చాటుకున్నారు. రాఖీ అంటే అనుబంధాన్ని, ప్రేమను తెలిపేది.



# టిడబ్జే మహబూబాద్ జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన బానోతు లక్ష్మణ్ నాయక్

- జర్నలిస్టు సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తా
- సైన్యంలో నిలబడి రాజుని నేను
- మీ కష్టాల్లో ముందుండి నడిపే మిత్రుని



మహబూబాబాద్ జిల్లాలోని గిరిజన జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సంక్షేమమే లక్ష్యంగా టిడబ్ల్యూజేఏ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా మున్సిపాలిటీ ఐ ఎం ఏ హాల్ నందు నిర్వహించిన తిరిగిన జర్నలిస్టుల ద్వితీయ మహాసభ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో గిరిజన రిపోర్టర్లు హాజరై తమ ఐక్యతను చాటారు. ప్రజాస్వామ్యంలో జర్నలిజం ఒక మూల స్తంభం లాంటిది. ముఖ్యంగా గిరిజన ప్రాంతం అయిన మహబూబాబాద్ లో మారుమూల ప్రాంతాల సమస్యలను వెలుగులోకి తెస్తున్న గిరిజన జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివి. కొంతమంది జర్నలిస్టులకు అక్రిడేషన్, హెల్త్ కార్డులు, ఇళ్లస్థలాలు వంటి సమస్యలతో వెనుకబడి ఉన్నారు. ఐక్యంగా పోరాడితేనే హక్కుల సాధించుకోగలమని గిరిజన జర్నలిస్టులు ఒక తాటిపై వచ్చి ద్వితీయ మహాసభను విజయవంతం చేసుకోగలిగారు. మహబూబాబాద్ గుడెంలో, కొండ ప్రాంతాలలో కథలు చెబుతున్నా, జర్నలిజం వైపు ప్రజల గొంతుకను మోస్తున్నా, ఒక ప్రత్యేకమైన టిడబ్ల్యూజేఏ ద్వితీయ మహాసభ సమావేశం జరిగింది. 18 మండల, జిల్లా గిరిజన జర్నలిస్టులు, రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. వచ్చిన జర్నలిస్టులు ప్రముఖత కోసం కాదు, సంపద కోసం కాదు ఒక గొప్ప శక్తి అయినా బానోత్ లక్ష్మణ్ నాయక్ ను జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భానోత్ లక్ష్మణ్ నాయక్ ని అందరూ ప్రేమగా అన్నా అని పిలిచే వారు. 18 మండలాల జనసమూహం మధ్య నిలబడ్డ బానోత్ లక్ష్మణ్ నాయక్ . ఆయన కళ్లతో యుద్ధం చెయ్యగలడు, పోరాటలు చేయగల ధైర్యం ఉంది. పత్రికా జర్నలిస్టుల యుద్ధం అంటే ఆయుధాలతో కాదు, మాటలతో, నిజంతో, అచంచలుగా ఎదిగి ధైర్యంగా నిలబడ్డ వ్యక్తి. జిల్లా నుంచి ఎన్ని బెదిరింపులు వచ్చినా, కార్యక్రమం రద్దు అనే సందేశాలు వచ్చినా, ఆయన వెనక్కి తగ్గలేదు. ఎందుకంటే బానోత్ లక్ష్మణ్ ఒక సైన్యం ఒక వ్యక్తి మాత్రమే కాదు ఆయన సమాజ బలం. మహబూబాబాద్ జిల్లా ద్వితీయ మహాసభ జరిగే సమయంలో తుఫాను మాదిరి సందేశాలు వచ్చిన లెక్కచేయకుండా, దృఢంగా గట్టిగా ఆయన నిలబడి తన సైన్యాన్ని కాపాడుకోగలిగారు. చీకట్లు వెలుగును ఆపాలని ఎన్ని శక్తులు ప్రయత్నించినా ఆయన వెనక్కి తగ్గలేదు. ఆయన మొండిగా ముందుకు నడిచారు, ఎందుకంటే ఆయన వెనుక ఒక కుటుంబం ఉంది, కనుకనే సామ్రాజ్యం స్థాపించారు. తను ఎదిగిన తీరు చూస్తే ఈ సమాజంలో జర్నలిస్టులది ఒక రక్త సంబంధం కాకపోయినా, వారి మధ్య నమ్మక సంబంధం ఉంటుంది. అన్నా జనసమూహాన్ని లక్ష్మణ్ నాయక్ హృదయపూర్వకంగా సభ సజావుగా సాగుతుంది మీరు అదేర్య పడకండి అని జిల్లా 18 మండలాల నుంచి వచ్చిన జర్నలిస్టులకు తన సొంత అన్న తమ్ముల్లాగా చూసుకొని వారిని ధైర్యంగా ఉండండి అని సభను ముందుండి నడిపారు. ప్రతి మండల నుండి వచ్చిన మిత్రులకు, నిశ్శబ్దంగా ఉండటం సులభమైన సమయంలో కూడా నా పక్కన నిలిచిన వారికి ధన్యవాదాలు తెలిపిన మహా వ్యక్తి. మీరు నా బలం. మీరు నన్ను నిలబెట్టి మహోత్తమైన స్థానం ఇచ్చారు. కావున మిమ్మల్ని నా గుండెలో పెట్టుకొని చూసుకుంటాను అని జర్నలిస్టు మిత్రులకు ధైర్యాన్ని నింపారు. ఒక సందర్భంలో అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ ఆ ఇద్దరూ నా మిత్రులు కూడా ఉండి ఉంటే నాకు ఇంకా కొండంత బలం ఉండేది అని కంటతడి పెట్టుకున్నారు. మరియు ఆ ఇద్దరు మిత్రులు నాకు ఎల్లకాలం తోడు ఉంటారని, నేను ఉన్నంతవరకు వారు నా మిత్రులుగా ఉంటారని భావిస్తున్న అని వారికోసం ఎల్లప్పుడు ఎదురు చూస్తూ ఉంటానని తెలిపారు.

**ఆయన ఒక అప్రతిహత వాగ్దానం చేశారు**

అది అర్ధరాత్రి అయినా, మధ్యాహ్నం అయినా, కష్టసమయం అయినా, ఆనంద సమయం అయినా నేను మీతో ఉంటాను. ఆజ్ఞాపించేందుకు కాదు, పక్కన నిలవడానికి. ఎందుకంటే నేను ఎవరిని బలవంతంగా మార్చే మనస్తత్వం కలవాడిని కాదు నిజాన్ని ఎంచుకున్న వారితో కలిసి నడవడమే నాకు తెలిసిన తత్వం కలవ్యక్తి. అందుకే అందరికి ఇష్టం బానోత్ లక్ష్మణ్ నాయక్. అందుకే అతనికి మహబూబాబాద్ జిల్లా పట్టం కట్టింది. మహబూబాబాద్ జిల్లా టిడబ్ల్యూజేఏ ద్వితీయ మహాసభ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా భానోత్ లక్ష్మణ్ నాయక్ ను ఎన్నుకున్నారు. ఆయనకి ముఖ్యం పదవి కాదు, ఒక ప్రజా ప్రతినిధిగా, జర్నలిజం అంటే ఏమిటో చూపించే ప్రతీకగా, ఆత్మ విశ్వాసంతో, ప్రజలతో కలసి ఉండే సీనియర్ జర్నలిస్టు అతను. మహబూబాబాద్ జిల్లా టీడబ్ల్యూజేఏ ద్వితీయ మహాసభలో బానోతు లక్ష్మణ్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న అనంతరం 18 మండలాల జర్నలిస్టు మిత్రులు మాట్లాడుతూ ఆయన ఈ మహబూబాబాద్ జిల్లాలో దొరికిన ఆణిముత్యం లాంటివాడు. విశ్వాసం కలిగిన, ధైర్యవంతుడైన జర్నలిస్టును మహబూబాబాద్ గిరిజన ప్రాంత జర్నలిస్టులు తనని ఏకగ్రీవంగా ఎన్నుకున్నాం. ఈ గిరిజన ప్రాంతం వెనుకబడిన జిల్లాగా పేరుపొందింది. మా బానోతు లక్ష్మణ్ నాయక్ అధ్యక్షతన మేము ఈ 18 మండలాల జర్నలిస్టులకు బానోత్ లక్ష్మణ్ నాయక్ అనే అధ్యక్షుడి సహకారంతో జర్నలిజం అనే పేరుని కలంతో నిజాన్ని రాయగల ధైర్యాన్ని ఇస్తుందని నమ్ముతున్నాం అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షునిగా ఎన్నుకోబడిన బానోత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర నాయకులకు, నా తోటి జర్నలిస్టు మిత్రులకు ధన్యవాదాలు. నేను ఇచ్చిన హామీలు, ఇకపై నా మహబూబాబాద్ జిల్లా 18 మండలాల జర్నలిస్టులు ఏ విధంగా ఉండాలో నా మిత్రులే నిర్ణయిస్తారు. నేను సైన్యంలో ఉండే రాజుని, మీరు రాసిన గీత దాటి ముందుకు వెళ్లలేను, మీరు ఇచ్చిన తీర్పు మాత్రమే నేను శిరసావంచి పాటిస్తాను. గత కొన్ని సంవత్సరాలుగా గిరిజన జర్నలిస్టులు పడుతున్న కష్టాలను చూసి, ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేసి మీ సమస్యలకు పరిష్కారం చూపి, మీ

# బీర్ల అయిలయ్య నివాసంలో ఘనంగా రాఖీల పండుగ వేడుకలు

- బీర్ల అయిలయ్యకి రాఖీలు కట్టిన అక్కా చెల్లెళ్లు ఆడపడుచులు



హైదరాబాద్ బంజారాహిల్స్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అధికారిక నివాసంలో రాఖీల పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలేరు నియోజకవర్గం, మరియు ఇతర ప్రాంత అడబిడ్డలు,మహిళలు,అక్క చెల్లెల్లు బీర్ల అయిలయ్యకి రాఖీలు కట్టి రాఖీల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రాఖీ పండుగ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అడబిడ్డలకు,అక్క చెల్లెళ్లకు చీరలను బహుమతులుగా అందజేసి అన్న చెల్లెళ్ల అనుబంధాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర,ఆలేరు నియజవర్గా అక్క చెల్లెళ్లకు ఆడబిడ్డలకు రాఖీల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అక్క చెల్లెళ్లు ఆడబిడ్డలతో వచ్చిన ప్రజాప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ముఖ్యమంత్రి లక్ష్యంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని,ఈ రాఖీ పండుగ సందర్భంగా మరోసారి అక్క చెల్లెలు అందరికీ రాఖీల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ,మీ సోదరుడుగా,మీ అన్నగా,మీ తమ్ముడిగా,వెన్నంటి ఉండి ఆలేరు అభివృద్ధిలో,మీ సహాయ సహకారాలతో ముందుకు వెళ్తానని అన్నారు,మా అక్క చెల్లెల ఆశీర్వాదం నాపై ఎప్పటికీ ఉండాలని కోరుతూ మరోసారి రాఖీల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

- ఆడపడుచుల రాఖీల సందడి
- సామూహిక యజ్ఞోపవీత ధారణ
- పద్మశాలీల శోభాయాత్ర
- ఉపాకర్మ హెూమాలు



రాఖీ పౌర్ణమి సందర్భముగా శనివారం ఆడపడుచుల రాఖీల సందడి, సామూహిక యజ్ఞోపవీత ధారణలు, ఉపాకర్మ వేడుకలు, పద్మశాలీ ల శోభాయా త్ర వంటి కార్యక్రమాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొన్నది. ప్రతి సంవత్సరం శ్రావణ మాసములోని పౌర్ణమి రోజున రాఖీ పౌర్ణమి వేడుకలను ప్రజలు సుఖ సంతోషాలతో జరుపకుంటారు. శనివారం జరిగిన ఈ పండుగ సందర్భంగా పలువురు ఆడపడుచులు తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టేందుకు గాను తమ పుట్టింటికి పయనమయ్యారు. బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలలో రాకపోకలు సాగించడం తో రహదారులు రద్దీగా మారాయి. ఉదయాన్నే తలంటు స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలను ధరించి రాఖీ వేడుకలను ఆనందోత్సవాల మధ్య జరప కొన్నారు. పద్మశాలీలు సామూహిక యజ్ఞోపవీత ధారణను చేపట్టారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి హరిహర క్షేత్రంలో శనివారం సుమారు 50 మంది పద్మశాలి కుల బాంధవులు నూతన యజ్ఞాపవీత ధారణ సామూహికంగా నిర్వహించుకున్నారు. సాయంత్రం పద్మశాలీల కులదైవమైన మార్కండేయ చిత్రపటాన్ని అలంకృత ట్రాక్టర్ పై ఉంచి, చేనేత పనిముట్లతో పురవీధుల గుండా ఘనంగా ఊరేగించి శోభాయాత్ర నిర్వహించారు. పలుచోట్ల బ్రాహ్మణ కుల బాంధవులు ఇటీవల ఉపనయనమైన నూతన వటువులకు ఉపాకర్మ వేడుకలను వేదోక్తంగా నిర్వహించారు.

# బిఆర్ఎస్ మండల పార్టీ యువ నాయకుడు తగుళ్ల కొండల్ యాదవ్ ఆర్థిక సహాయం



పోతేపల్లి గ్రామానికి చెందిన అనారోగ్యంతో గన్నోజు బాలస్వామి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వెల్దండ యువజన బిఆర్ఎస్ మండల నాయకుడు తగుళ్ల కొండల్ యాదవ్ ఉదయం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు,బాలస్వామి మృతి ఎంతో బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు సాయి యాదవ్,లట్టు యాదవ్, అంజి యాదవ్,మహేష్ యాదవ్, శేఖర్ చారి,అర్జున్,శివ తదితరులు పాల్గొన్నారు

# ఇది మాములు బాదుడు కాదు రాఖీ పండుగ నాడు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సు చార్జీల పెంపు


Devarakonda Depot
20069A38499 09/08/25 14:05
Service Number: HY11
EXPRESS 1.5
DEVARAKONDA TO MGBS-EXP Trip N
DEVARAKONDA BS TO
IS SADAN
ADT: 1 x 220.00 = ₹ 220.00
Total ₹ 220.00
Payment Mode: Cash
CND: 177052 DRV: 177052
Waybill: 195044078 Bus: TS05Z0279

రాష్ట్రవ్యాప్తంగా.రాఖీ పండుగ. సందర్భంగా ఆర్టీసీ బస్సులు అధిక చార్జీలు వసూలు చేస్తున్నయని ప్రయాణికులు ఆరోపించారు దేవరకొండ నుంచి హైదరాబాద్ సాధారణ రోజుల్లో ?160చార్జి ఉండగా రాఖీ పండుగ సందర్భంగా అదనంగా ?220 వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు పండుగా రోజు అధిక చార్జీలు వసూలు చేయడం ప్రజలను దోపిడీ చేయడమే అన్నారు.నల్గొండ టు మిర్యాలగూడ మామూలు సమయంలో బస్సు చార్జీ రూ 60. పండుగ సందర్భంగా 120 కి పెంచారు ఇలా ఒకేసారి చార్జీలు పెంచడంతో ప్రయాణికులు ఆవేదనకు గురవుతున్నారు. ప్రయాణికులు మాట్లాడుతూ రాఖీ పండుగ సందర్భంగా బస్సు చార్జీలు పెంచి ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం బహుమతులు ఇచ్చిందని విమర్శిస్తున్నారు

# అక్కడ రక్షాబంధన్. ఇక్కడ వృక్షా బందన్.........

- ఆక్సీజన్ ఇచ్చే చెట్లకు రక్షాబంధన్.......
- చెట్లు లేకుంటే ఆక్సిజన్ వీపుకు పెట్టుకొని ఎలా తిరుగుతమో విన్నూత్న ప్రదర్శన......





మహబూబబాద్ పట్టణ పరిధిలో రాబోయే రోజులల్లో చెట్లను నరికి వేస్తే ఆక్సీజన్ లేక మానవులు ఏవిధంగా వీపుకు ఆక్సీజన్ సైలెడర్ పెట్టుకొని రిరుగుతమో కండ్లకు కట్టినట్టు ప్రదర్శన ద్వారా వీపుకు సోలేడర్ కట్టుకొని. ఒక చేతితో మొక్క పట్టుకొని చూపించిన హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న. ఈ ప్రదర్శన ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రాఖీ పండుగ సందర్భంగా ఆడపడుచులు అందరూ అన్నతమ్ములకు రాఖీలు కట్టి రక్షాబంధన్ పండుగ జరుపుకుంటారు. కానీ ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మదరబోయిన యకన్న బృందం సహకారంతో పాత కలెక్టర్ ఆఫీసు రోడ్డులో ఉన్న వివిధ రకాల చెట్లకు మహిళలలు రాఖీలు కట్టి రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. ఆక్సీజన్ ఇచ్చే చెట్లకు 7 సంవత్సరాలుగా రాఖీలు కట్టిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న. మదారబోయిన యకన్నలు మాట్లాడుతూ....... చెట్లు లేకుంటే మానవ మనుగడ సాగదని అందుకే వృక్షాలను పరిరక్షించాలని. పచ్చని వాతావరణం నెలకొల్పాలని లక్ష్యంతో గత 7 సంవత్సరాలుగా అడపడుచులతో చెట్లకు పసుపు కుంకుమలు పెట్టీ రాఖీలు కట్టి మనుషులకు చెట్లకు ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తూ ప్రతి ఒక్కరు మొక్కలు మాటలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రకృతిని ఆరాధించే సంప్రదాయం మన దేశం లో ఉన్నదని. అది మానవుల దగ్గర నుంచి మొదలుకొని చాలా మంది ప్రకృతిని ఆరాధించే వారని మానవుడు జీవించడానికి అవసరమైన అన్ని ప్రకృతి అందిస్తుందని అన్నారు. కాబట్టి మానవుడు ప్రకృతి వనరులను కాపాడుకోవడం మన బాధ్యత అని తెలిపారు. ఆడపడుచులు కూడా మట్లాడి వారి అన్నందన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుంటి రామక్క. మదరబోయిన లింగన్న. గంట కొమలత. వల్లపు స్వప్న. కడారి మంజుల. గుంటి కార్తీక్. బెజ్జం ఐలేష్. వల్లపు హరిబాబు. జంగా కుమార్. బందరి రాములు. కొత్త ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమి) సందర్భంగా పద్మశాలీలు జంజాల(జంధ్యాలు) మార్పించిన ఆలయ పూజారి



మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అపరాజపల్లి గ్రామంలో శ్రీరాములవారి ఆలయంలో (రాఖీ పౌర్ణమి) జంధ్యాల పూర్ణిమ సందర్భంగా గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జంజాల(జంధ్యాలు) మార్పించిన ఆలయ పూజారి అర్చన చేసి గాయత్రి మంత్రం చదివించి, జంధ్యాల పూర్ణిమ యొక్క ప్రాధాన్యతను తెలియజేసి పద్మశాలీలు అనుసరించాల్సిన నియమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పద్మశాలి అధ్యక్షులు వేముల నారాయణ, కోశాధికారి వేముల రవీందర్, వేముల పుల్లయ్య,దర్గయ్య,వీరన్న, వెంకటేశ్వర్లు, పుల్లయ్య ,రాజయ్య, రాజశేఖర్, గుండు సత్యం, పట్టాభి రామస్వామి, పట్టాభి లక్ష్మయ్య,వెంకన్న,లోకేష్, అభి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాకర్మ వేడుకలు

- సామూహిక యజ్ఞోపవీత ధారణలు



శ్రావణ పౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని శనివారం ఉపాకర్మ వేడుకలు సామూహిక యజ్ఞోపవీత ధారణలు ఘనంగా జరిగాయి. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో పౌర్ణమి రోజున జంధ్యాల పున్నమి సందర్భంగా బ్రాహ్మణ కుల బాంధవులు సామూహిక నూతన యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాలను నిర్వహించుకోవడంలో భాగంగా శనివారం పలుచోట్ల యజ్ఞోపవీత ధారణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉపనయనము అయిన నూతన వటువులకు ఉపాకర్మ క్రతువు నిర్వహించడం సంప్రదాయం. ఈ కోవలో సిద్దిపేట జిల్లా మందపల్లిలో నూతన వటవు దేశపతి కార్తికేయ శర్మ ఉపాకర్మ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ క్రతువులో భాగంగా గణపతి పూజ, స్వ స్తి పుణ్యాహ వాచనం, నవ ఋషుల పూజ, హెూమం ముంజీ విడిపించడం, వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్మార్త పండితులు వెల్ది రాకేష్ శర్మ, ఋగ్వేద పండితులు ఉప్పల భరద్వాజ్ శర్మ, దేశపతి కిరణ్ కుమార్ శర్మ, దేశపతి విద్యాసాగర్ శర్మ, కౌశిక్ శర్మ, సాత్విక్ శర్మ కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ పేరుతో సాగిస్తున్న ఆదివాసుల హత్యలను నిలిపివేయాలి.

**● సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య.**



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య స్మారక భవన్లో అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ చింత వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈసదస్సులో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య మాట్లాడుతూ... ఆదివాసీల హక్కులను కాలరాస్తూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అటవి సంపదనంతా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు పూనుకున్నాయని దానిలో భాగంగానే ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను మధ్యభారతంలో హత్యలు దాడులు అఘాయిత్యాలు చేస్తూ భయభ్రాంతులకు గురిచేసి అడవి నుండి ఆదివాసులను వెళ్ళగొట్టడం, చంపడం చేస్తున్నారని అన్నారు. ఒకపక్క కగార్ ఆపరేషన్ను నిర్వహిస్తూ మరోపక్క అటవీ సంపదను కార్పొరేట్లకు 7 వేల ఎకరాల అటవీ భూమిని ధారధత్వం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల ప్రాణాలను పణంగా పెట్టి ఉద్యమించి పెసా, 1/70,అటవీహక్కుల చట్టం, లాంటి చట్టాలను సాధించుకుంటే నేడు ఆ చట్టాలను తుంగలో తొక్కేందుకు అటవీ సంరక్షణ నియమాల చట్టాన్ని తీసుకొచ్చి ఇష్టానుసారం పాలకవర్గాలు కార్పొరేట్లకు ఎర్ర కార్పొరేట్ పరిచి అటవీ సంపదనంతా దోచిపెడుతున్నారని తెలిపారు. కావున ఆదివాసీలంతా ఐక్యతతో కొమరం భీమ్, బిర్సా ముండా,రాంజీ గోండు, అల్లూరి సీతారామరాజు లాంటి వీర యోధులను స్ఫూర్తిగా తీసుకొని అటవీ సంపద రక్షణ కోసం జల్ జంగల్ జమీన్ ఇజ్జత్ హమారా నినాదంతో ముందుకు సాగాలని, ఉద్యమంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర, జిల్లా నాయకులు బండారి ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు, హాలావత్ లింగ్యా, గుగులోతు సక్రు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాసంఘాల నాయకులు జడ సత్యనారాయణ, ఎస్ కే బాబన్న, బట్టు చైతన్య, బోనగిరి మధు, తోకల వెంకన్న, సామ పాపయ్య, పర్వత కోటేష్, అల్లి ఏకాంబరం, కుక్కమూడి యాకయ్య, రామచంద్రుల మురళీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ భవనం నుంచి సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లు

**● వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**



ఇందిరా సౌర గిరిజల వికాస పథకం అమలును వేగవంతం చేయాలి ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల వివరాలు పంపండి సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్ రెడ్ కో సి ఎం డి ఎస్ పి డి సి ఎల్ సి ఎం డి సింగరేణి కాలరీస్ సి ఎం డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు ఇందు కొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలలు ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు ఆర్ ఓ. ఎఫ్ ఆర్ భూముల వివరాలతో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజులలోగా సమర్పించాలని తెలిపారు జిల్లాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు కళాశాలలు కాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కొమురం భీం.బిర్సా ముండా ఆశయాలను సాడిద్దాం

**● గంగారం మండల కేంద్రంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సంబరాలు ర్యాలీ**



గంగారం మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మండల పరిధిలోని గ్రామాల ఆదివాసీ ఉద్యోగులు. నాయకులు. యువకులు మహిళలు. వివిధ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో హాజరై బస్ స్టాండ్ దగ్గర నుండి ఆశ్రమ పాఠశాల వరకు..జై ఆదివాసీ జై జై ఆదివాసీ..ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వర్ధిల్లాలి..అని పలు నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఆదివాసీ జెండా గద్దె వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం మండల అధ్యక్షులు పెనకా వెంకన్న.ఆదివాసీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు చుంచ శ్రీనివాస్ ల చేత జెండా ఆవిష్కరణ నిర్వహించారు. తదుపరి కొమరం భీం చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆహ్వానించిన వివిధ సంఘాల నాయకులతో కొబ్బరి కాయలు కొట్టించి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి బుర్క యాదగిరి ఉద్యోగుల సంఘం ముడిగా రాంచందర్ మాట్లాడుతూ. ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం సంస్కృతి సంప్రదాయాల ఆదిమ జాతులు అంతరించిపోయే ప్రమాదం ఉంది అని ఆదివాసీ రక్షించే ప్రయత్నంలో భాగంగా ఐక్య రాజ్య సమితి 1994 ఆగస్టు 9నీ ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ప్రకటించింది.ఆనాటి నుంచి ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీ ప్రపంచ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటునం అని కొనియాడారు.ప్రతిగూడెంలో ఆదివాసీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు అని వచ్చే ఏడాది నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమానికి మండలంలోని ప్రతి గూడెంలో శాశ్వత ఆదివాసీ జెండా గద్దెల నిర్మాణం చేయాలని కోరారు.మండల కేంద్రంలో త్వరలో ఆదివాసీ జెండా గద్దె.కొమురం భీం.అంబేత్కర్ విగ్రహాల ఆవిష్కరణ కోసం కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక గంగారం సబ్ ఇన్స్పెక్టర్ బి.రవి కుమార్ సిబ్బంది తో హాజరైనారు.ఇర్ప అనంతరావు గెజిటెడ్ హేడ్ మాస్టర్.ఆదివాసీ ఉద్యోగులు మొలక్కం లక్ష్మి నర్సు చుంచ మహేందర్. నాగేశ్వరరావు. కోర్స ఆదినారాయణ. జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం. ఎమ్మార్పీఎస్ గంగారం మండల అధ్యక్షులు రిపోర్టర్ మెంతినీ సురేష్ ఈస శ్యాం రావు కల్తీ రమేష్ యాప అశోక్ సురేష్.గౌడ సంఘం మల్లన్న. ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ చుంచ నాగేశ్వర్ రావు. రణధీర్. భరత్. పర్శక వీరాస్వామి. శ్రీరాములు సారయ్య. విజయ్. తదితరులు పాల్గొన్నారు

# ఇల్లూరు గ్రామంలో గోడ గడియారాలు పంపిణీ..

మధిర:-మధిర మండలం ఇల్లూరు గ్రామంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ.మల్లు భట్టి విక్రమార్క గారి చిత్రపటం ఉన్న గోడ గడియారాలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గ్రామ శాఖ అధ్యక్షుడు పత్తెపరుపు సంగయ్య గారు,కోట.అంజయ్య గారు అధ్వర్యంలో పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో కోట. రాకేష్, కోట. వెంకటేశ్వర్లు (సోషల్ మీడియా ఇంచార్జ్), కోట. వాసు, కోట. అశోక్, ప్రశాంత్, గద్దల. రాకేష్, కళ్యాణ్, వినయ్, కోట. వెంకటరత్నం, కోట.నగేష్, శ్రీను, చాట్ల. మరియనందం, చాట్ల. భార్గవ్, కోట. సందీప్, కోట. రమేష్, కటారపు.



పుల్లయ్య, కోట. గోపి, కోట. జయరాజు, కోట. నాగేశ్వరరావు, కోట. ఏసు, కోట. చిన్నప్ప, తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే కుంభం కి రాఖీ కట్టిన మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ పోతంశెట్టి మంజుల



భువనగిరి కుంభం అనిల్ కుమార్ రెడ్డికి రాఖీ కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన పోతంశెట్టి మంజుల భువనగిరి మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్

## గద్దర్ కూతురు చేతుల మీదుగా అవార్డు అందుకున్న గాయకుడు



గద్దర్ వర్ధంతి సందర్భంగా గద్దర్ కూతురు వెన్నెలక్క సాంస్కృతిక సారధి చైర్మన్ మరియు టిఆర్ఎస్ లీడర్ బండ శీనన్న ప్రెస్ క్లబ్ చైర్మన్ హైదరామన్న సినీ గాయకులు మురళీమధు తెలంగాణ సంస్కృతిక సమైక్య అధ్యక్షులు శనివారం బాబ్జి ఆధ్వర్యంలో గాయకుడు రాళ్ల తిరుపతి అవార్డును అందుకోవడం జరిగింది. అవార్డు రావడం పట్ల గాయకుడు రావుల తిరుపతి సంతోషం వ్యక్తం చేశాడు

## ట్రాన్స్ జెండర్స్ కీ భట్టివిక్రమార్క గారి చిత్రపటం వున్నా గోడ గడియారలు పంపిణి.

మధిర మండలం ఇల్లూరు గ్రామం లో శనివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ. మల్లు భట్టివిక్రమార్క గారి చిత్రపటం ఉన్న గోడ గడియారలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ కిషోర్ గారి ఆదేశాలు మేరకు కాంగ్రెస్ సినియర్ నాయకుడు గ్రామ శాఖ అధ్యక్షుడు సంగయ్య గారు, కోట అంజయ్య గారు, కోట రాకేష్, సహప్రజడ, ఆధ్వర్యంలో ట్రాన్ జండర్స్ కీ భట్టి విక్రమార్క గారి చిత్రపటం వొన్న గోడగడియారాలు పంపిణి చేయడం జరిగింది వారు ఎంతో సంతోషించారు.

## టిఎంజెఎఫ్ 2వ రాష్ట్ర మహాసభ కరపత్రం ఆవిష్కరించిన పంజాల పెంటయ్య గౌడ్



బీబీనగర్ మండల కేంద్రంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో టిఎంజెఎఫ్ 2వ రాష్ట్ర మహాసభ ఈనెల 12వ తేదీన జరుపుకుంటున్న సందర్భంగా బీబీనగర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్ చే కరపత్రం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల టిఎంజెఎఫ్ అధ్యక్షులు బక్కన్న నరసింహ,మండల ఉపాధ్యక్షులు పాముకుంట్ల ఉషా కిరణ్,మండల జనరల్ సెక్రెటరీ మంచాల అనిల్ కుమార్ మాదిగ పాల్గొన్నారు.

## ఎంపీ చామల జన్మదిన సందర్భంగా రూపొందించిన పాటల సిడి ఆవిష్కరణ

భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తన జన్మదినం సందర్భంగా రూపొందించిన పాటల సీడీని ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సామల ప్రవీణ్ రెడ్డి,ఎలిమినేటి కిషోర్ రెడ్డి,బీబీనగర్ మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు దేశం విజయ్ గౌడ్,ఉట్కూరి నాని తదితరులు పాల్గొన్నారు.

## బాధ తట్టుకోలేక ఉరి వేసుకొని వృద్ధుడి ఆత్మహత్య



గంగాధర మండలం మధురానగర్ గ్రామంలో శనివారం ఇంట్లో ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందాడు, వివరాలలోకి వెళితే కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామానికి చెందిన అల్లకుంట గంగారం వయసు 70 సం. ప్రస్తుతం మధురానగర్ లో అతని పెద్ద కొడుకుతో నివాసం ఉంటున్నాడు గత 5 సంవత్సరాల నుండి అతని కుటుంబ సభ్యులు అయినా భార్య, కూతురు, కొడుకు వరుసగా ముగ్గురు చనిపోవడం వల్ల బాధ తట్టుకోలేక మద్యానికి బానిసై ఒంటరితనంతో బాధపడేవాడు. ఒంటరితనం భరించలేక నిన్న ఇంట్లో నుండి వెళ్ళాడు కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికిన ఆచూకీ దొరకలేదు.శనివారం ఉదయం అతని పెద్ద కొడుకు శ్రీనివాస్ ఇంటి షటర్లు తెరిచి చూసేసరికి ఇంట్లోనే వెంటిలేటర్ కి ఉరి పెట్టుకొని మరణించి ఉన్నాడు అని అతని కొడుకు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు గంగాధర ఎస్సై బీ వంశీకృష్ణ తెలిపారు.

# ఎల్ ఓ సి అందజేత,

భీమారం గ్రామానికి చెందిన సెగ్యం లక్ష్మి అనే మహిళ అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతుందని నిరుపేద కుటుంబానికి చెందినదని, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకుపోవడంతో రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయడంతో శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు సెగ్గం లక్ష్మికి అందజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొక్కుల నరేష్, కోట రమేష్, ఆవిడపు మహేష్, జరుపుల రమేష్, బోయిని కుమార్ పాల్గొన్నారు



# జిల్లాలోని ఆదివాసీలను అన్ని రంగాల్లో ముందుంచడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**● కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు**



కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి కొత్తగూడెం క్లబ్ వరకు పోలీస్ అధికారులు ఆదివాసీ నాయకులు స్థానికులతో భారీ ర్యాలీ నిర్వహణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ ఐపిఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంగణం నుండి కొత్తగూడెం క్లబ్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో పోలీస్ అధికారులు ఆదివాసీ నాయకులు ప్రజలు స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం కొత్తగూడెం క్లబ్ లో ర్యాలీ లో పాల్గొన్న ఆదివాసీ నాయకులు ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూజిల్లా ప్రజలకు ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశార ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు తెలంగాణ రాష్ట్రంలోనే ఆదివాసి జిల్లాగా పేరొందిన భద్రాద్రి జిల్లాలో నివసించే ఆదివాసి ప్రజలు అన్ని రంగాల్లో ముందుండేలా చూడడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగాఎస్పీ తెలిపారు ఇందులో భాగంగానే ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల కోసం ప్రభుత్వం తరఫున జిల్లా పోలీస్ శాఖ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసి ప్రజలకు విద్య వైద్యం రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత కోసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లు ఏర్పాటు చేయడమే కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు శిక్షణ తరగతులను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు చర్ల మండలంలోని చెన్నాపురం పూసుగుప్ప సరిహద్దు గ్రామాల్లో సుమారుగా రెండు కోట్ల రూపాయల వ్యయంతో రెండు మొబైల్ హాస్పటల్ లను దుమ్ముగూడెంలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను పూసగుప్ప నుండి చత్తీస్గడ్ సరిహద్దు వరకు రెండు కిలోమీటర్ల దూరం రోడ్డును సుమారుగా మూడు కోట్ల రూపాయలతో నిర్మించడం జరిగిందని తెలిపారు ఏజెన్సీ ప్రాంత యువతకు ఉపయోగపడే విధంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో పోలీస్ శాఖ సహకారంతో గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు తెలంగాణ ప్రభుత్వ పునరావాస పాలసీకి ఆకర్షితులై ఈ సంవత్సర కాలంలో సుమారుగా 300 మందికి పైగా నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు లొంగిపోవడం జరిగిందని జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీలకు అండగా ఉంటూ వారి సంక్షేమం అభివృద్ధి కొరకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు అనంతరం జిల్లాలోని ఆదివాసీ కుటుంబాల నుండి ఉద్యోగాలలో చదువులో ప్రతిభ కనబరిచిన వారిని ఘనంగా సత్కరించారు ఈ సమావేశంలో పాల్గొన్న వారందరికీ ఈ సందర్భంగా సహాపంక్తి భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఒకటో పట్టణ స్టేషన్ సిఐ కరుణాకర్ మూడవ పోలీస్ స్టేషన్ సీఐ శివప్రసాద్ ఇతర పోలీసు అధికారులు సిబ్బంది ఆదీవాసీ నాయకులు స్థానికులు పాల్గొన్నారు

# రాఖీ పండుగ రోజు రైతులకు యూరియా కోసం తిప్పలు

**● చెప్పుల క్యూలైన్ పోలీసుల జోక్యంతో వరుసలో రైతులు**



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెనుకేపల్లి గ్రామంలో రాఖీ పండుగ రోజు యూరియా ఎరువుల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామంలో సుమారు 300 మంది రైతులు ఉండగా, కేవలం సగం లోడు యూరియా మాత్రమే రావడంతో తెల్లవారుజామునే స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం వద్ద రైతులు భారీగా చేరుకున్నారు. ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు గోదాం తెరవకపోవడంతో రైతులు చెప్పులను క్యూలైన్‌లో అమర్చి నిరీక్షించారు. మండల వ్యాప్తంగా యూరియా కొరత తీవ్రంగా ఉందని, అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.. తరువాత సొసైటీ సిబ్బంది సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకుని చెప్పులను తొలగించి రైతులను వరుసలో నిలబెట్టారు. అనంతరం ఒక్కొక్కరికి రెండు బస్తాల చొప్పున యూరియా పంపిణీ జరిపారు. అయితే తక్కువ పరిమాణంలో సరఫరా కావడంతో రైతుల్లో అసంతృప్తి నెలకొంది.

# బిసి రిజర్వేషన్లకై డిల్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే మురలీ నాయక్

**● శాలువకప్పి కృతజ్ఞతలు తెలిపిన బిసి నేతలు**



మహాబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీ రిజర్వేషన్ల సాధనకై ఢిల్లీ నడిబొడ్డున గళం విప్పిన మానుకోట శాసనసభ్యుడు డాక్టర్ భూక్య మురళీ నాయక్ ను రాష్ట్ర బిసి నేత శంతన్ రామరాజు వారి స్వగృహంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. బొకే శాలువకప్పి మిఠాయిలు పంచారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ టీపీసీసీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన బీసీ రిజర్వేషన్ ఉద్యమంలో ఎమ్మెల్యే మురళీ నాయక్ పోరాటం బిసిలపట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని కొనియాడారు. దేశంలో ఎక్కడాలేని విధంగా బిసి కులగణ ద్వారా 42శాతం రిజర్వేషన్లకోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమన్నాడు. నియోజకవర్గంలో ఎంత పనివత్తిడి వున్నా బిసి నేతలు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే చేసిన పోరాటం పట్ల ఈప్రాంత బిసి సబ్బండ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయన్నాడు. నాలుగు నెలలుగా రాష్ట్రపతి వద్ద బిసి బిల్లు పెండింగులో ఉండడం సిగ్గుచేటన్నాడు. ఈవిషయమై కాంగ్రెస్ నేతలకు రాష్ట్రపతి అపాయింట్మెంట్ కూడా ఇవ్వకపోవడం రాజ్యాంగానికి గొడ్డలిపెట్టని అన్నాడు. బిసి సమాజాన్ని బీజేపీ ఇంకెంతో కాలం మోసంచేయజాలదని అన్నాడు. దేశ ఆర్థికరంగానికి వెన్నెముకగా ఉన్న బిసిలు బిజెపి కుట్రలను గమనిస్తున్నారన్నాడు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ వెంటే బిసి సమాజం ఉంటుందని అన్నాడు. బిసిలకు శత్రువులేవరో మిత్రులెవరో మొన్నటి ఢిల్లీ ధర్నాతో దేశవ్యాప్తంగా బీసీలకు తెలిసిపోయిందని అన్నాడు. బీసీలంతా చేయిచేయి కలిపి కదం తొక్కాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చాడు. ఇంకా ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సల్వాది దిలీప్, కమ్మగాని కృష్ణమూర్తి, తెలంగాణ ఉద్యమకారుని చంద్రలేఖ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 65వ భారత యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**● జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి**





ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో 65వ భారత యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.మున్సిపల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించి,యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంజీవ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎంతో మందిని నాయకులని తయారుచేసి,దేశంనికి సేవ చేసే అవకాశం యూత్ కాంగ్రెస్ నాయకులకి లభించింది అని తెలిపారు.అలాగే ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రతి గడపకు చేరే విధంగా యూత్ కాంగ్రెస్ నాయకులు తెలియజేస్తు పార్టీని మరింత బలోపేతం చేయాల్సిందిగా కోరడమైనది.ఈ కార్యక్రమం యూత్ కాంగ్రెస్ నాయకులు రఫీయుదిన్, కార్తీక్, సాయి చేరన్, బాలకృష్ణ, దామోదర్ రెడ్డి, సల్మాన్ రాజు, నిఖిల్, వివేక్ రెడ్డి, హరివార్ధన్, మణికంఠ, బాబుల్ తదితరులు పాల్గొన్నారు..

# అక్క తమ్ముడు అన్న చెల్లెల్ల ప్రేమకు ప్రతిక రక్షాబంధన్



రాఖి పౌర్ణమి సందర్భంగా వారి సోదరులకు రాఖి కట్టిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ముందుగా ఘట్కేసర్ మున్సిపల్ పట్టణ మరియు విలీనం అయినా గ్రామ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ...అనంతరం మాట్లాడుతూ శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున...రక్షా బంధన్‌ను జరుపుకుంటారు.అక్కచెల్లెళ్లు,తమ అన్నదమ్ములకు ప్రేమతో రాఖీ కడుతారు.అక్క తమ్ముడు,అన్న చెల్లెళ్ల ప్రేమకు ప్రతీకగా నిలిచిన రక్షాబంధన్‌ను దేశవ్యాప్తంగా ఎంతో ప్రత్యేకంగా జరుపుకుంటారు.ఈ ఏడాది 2025లో ఆగస్టు 09న రాఖీ పౌర్ణమి వచ్చింది.రక్షా బంధన్ సందర్భంగా మీ ఆత్మీయులకు ప్రేమతో ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేయండి."అమ్మ తర్వాత అమ్మవి నువ్వు.. నాన్న తర్వాత నాన్నవి నువ్వు ,నన్ను భుజాల మీద ఎత్తుకుని పెంచావు.రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు!" అమ్మలో అనురాగం,నాన్నలో ప్రేమ కలగలిపిన బంధం ఇదని రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# యెనుముల కేశవరెడ్డి కి రాఖీలు కట్టి ఆశీర్వాదం తీసుకున్న టిడిపి మహిళా నాయకులు



అన్న ఆప్యాయత.. అక్కా చెల్లెళ్ల అనురాగ బంధం ఆత్మీయ వేడుక రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) సందర్భంగా శనివారం మాచర్ల నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి కి మాచర్ల పట్టణ టీడీపీ మహిళా నాయకులు రాఖీలు కట్టి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.

# వీర తిలకం దిద్దిన అక్క చెల్లెల్లు

**● రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎల్వి తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు**



రాఖీ పౌర్ణమి సందర్భంగా హుజురాబాద్ పట్టణానికి చెందిన తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్వి అర్జున్ నివాసంలో సోదరి అశ్విని,ఇతర సోదరీమణులు రాఖీలు కట్టారు. ముందుగా హారతి ఇచ్చి, వీర తిలకం దిద్దిన అనంతరం రాఖీ కట్టి, నోరు తీపి చేసి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎల్వి అర్జున్ మాట్లాడుతూ,రక్షాబంధన్ పండుగ కులమతాలకు అతీతంగా సోదర-సోదరీమణుల అనుబంధానికి ప్రతీక అని పేర్కొన్నారు.ఈ పండుగ మనసుల్లో ప్రేమ,విశ్వాసం,ఐక్యతను పెంపొందిస్తుందని,ప్రతి సోదరుడు సోదరీమణుల రక్షణ బాధ్యతను హృదయపూర్వకంగా స్వీకరించి సమాజంలో సౌభ్రాతృత్వాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# కిరణ్ కు షర్మిల దీవెనలు



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి రక్షాబంధన్ పండుగ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆశీస్సులు శనివారం తీసుకున్నారు. రాఖీ పండగ సందర్భంగా హైదరాబాదులో ఉన్న వైఎస్ షర్మిలమ్మను ఆమె ఇంట్లో కిరణ్ కుమార్ రెడ్డి కలిసి రాఖీ కట్టించుకుని ఆమె ఆశీస్సులను తీసుకున్నాడు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన తమ్ముడిగా మరింతగా అభివృద్ధి చెందాలని దీవెనలు అందించారు

# హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం... ఒకరు మృతి...



మండల కేంద్రమైన మర్రిపాడు నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై పెట్రోల్ బంకు సమీపాన ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది, లారీ బైకును ఢీకొట్టడంతో కడప జిల్లా బద్వేల్ సుమిత్రా నగర్ కు చెందిన మహమ్మద్ (22) అనే యువకుడు అక్కడక్కడే మృతి చెందగా మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి, గాయాలు పాలైన యువకుడు కు ప్రభుత్వ వాహనం సహాయముతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు, అనంతరం మృతుడు మహమ్మద్, తోపాటు మరో యువకుడు ఆకాశ్ వీరిద్దరూ కలిసి పిల్లలను స్కూల్లో చేర్పించేందుకు బద్వేల్ నుంచి నెల్లూరుకు వెళ్లారు. తిరిగి బద్వేల్ వస్తుండగా మర్రిపాడు వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. దీంతో మర్రిపాడు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు,

# బిజ్జం పల్లిలో సిపిఎం రైతు సంఘం ధర్నా



ఉదయగిరి మండల పరిధిలోని బిజ్జంపల్లి గ్రామంలో సిపిఎం రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలకు ఇష్టం లేని స్మార్ట్ మీటర్లు ఎవరికోసం బిగిస్తున్నారని ప్రశ్నించారు ఎన్నికలకు ముందు నారా లోకేష్ వాటిని పగలగొట్టమని పిలుపునిచ్చారు అదే స్మార్ట్ మీటర్లు లను లోకేష్ మంత్రి అయిన తర్వాత పోలీసు బలగాల సహాయముతో బిగించాలని చెబుతున్నారు ఈ వ్యవహారం కేవలం ఆదాని కంపెనీకి లాభం చేకూర్చే విధంగా ప్రభుత్వం పాలకులు వ్యవహరిస్తున్నారని వాటిని ప్రజలు పార్టీలు అతీతంగా తిరస్కరించాలని కోరుతున్నామని అన్నారు.ఇంటింటికి స్మార్ట్ మీటర్లు బిగించమని చెబుతున్నారు వాటి వలన 500 వచ్చే బిల్లు 5000గా వస్తుందని వాటిని ప్రజలందరూ తిరస్కరించాలని సిపిఎం రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. వాటి వలన ఎక్కువగా నష్టం వాటిల్లుతుందని తెలిపారు అన్ని రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్ల విషయంలో అన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని బెంగాల్లో పూర్తిగా వ్యతిరేకించారనీ దక్షిణాది రాష్ట్రాలలో కూడా వ్యతిరేకిస్తున్నారనీ కానీ వాటిని ఆంధ్రలో బలపరుస్తున్నారని అన్నారు దుర్మార్గంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని దీనిని ప్రజలందరూ తిరస్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజంపల్లి గ్రామ ప్రజలు ఎంపీటీసీ కాకు విజయ రైతు సంఘం నాయకులు సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కోహ్లీ ఇచ్చిన కానుకను పదిలంగా దాచుకున్న సిరాజ్!

విరాట్ కోహ్లీ మహ్మద్ సిరాజ్ మధ్య ప్రత్యేక అనుబంధం ఉంది. కోహ్లీ చివరిసారిగా ధరించిన టెస్ట్ జెర్సీని సిరాజ్‌కు కానుకగా ఇచ్చాడు. దాన్ని మహ్మద్ సిరాజ్ పదిలంగా తన ఇంట్లో దాచుకున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా తర్వాత, సిరాజ్.. టీమ్‌ఇండియాకు కీలక బౌలర్‌గా మారాడు. తాజాగా ముగిసిన తెందూల్కర్‌–అండర్సన్ ట్రోఫీలోనూ అయిదు మ్యాచుల్లో 23 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. అలాగే రెండు సార్లు అయిదు వికెట్ల ప్రదర్శన కూడా చేశాడు.ముఖ్యంగా ఈ ట్రోఫీలో భాగంగా ఓవల్ వేదికగా జరిగిన చివరి మ్యాచ్‌లో టీమ్‌ఇండియా ఆరు పరుగుల తేడాతో గెలిచి, సిరీస్‌ను సమం చేయడంలో.. సిరాజ్ కీలకపాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో అతడు రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి తొమ్మిది వికెట్లు తీసుకున్నాడు. ఇప్పటి వరకు 41 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన సిరాజ్ 123 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లాండ్ టూర్‌లో టీమ్‌ఇండియా విజయం సాధించిన తర్వాత విరాట్ కోహ్లీ.. సోషల్ మీడియా వేదికగా సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణను ) ప్రశంసించాడు. ముఖ్యంగా మహ్మద్ సిరాజ్ అద్భుతంగా రాణించి, టీమ్‌ఇండియా విజయంలో కీలకపాత్ర పోషించాడని కొనియాడాడు. దానికి సిరాజ్ కూడా స్పందిస్తూ.. విరాట్ కోహ్లీకి కృతజ్ఞతలు తెలిపాడు. విరాట్ కోహ్లీ, మహ్మద్ సిరాజ్ మధ్య చాలా ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో మహ్మద్ సిరాజ్ ఆడాడు. అతడిలోని ప్రతిభను గుర్తించిన కోహ్లీ ప్రత్యేకంగా ప్రోత్సహించాడు. సిరాజ్‌ను వరల్డ్ క్లాస్ బౌలర్‌గా తీర్చిదిద్దడంలో విరాట్ కోహ్లీ పాత్ర కూడా ఉంది! ఈ నేపథ్యంలో వారి మధ్య స్నేహం చిగురించింది. అందుకే విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత.. అతడు లేని డ్రెస్సింగ్ రూమ్ అసంపూర్ణంగా ఉందని సిరాజ్ వాపోయాడు. ప్రస్తుతం ఈ పేసర్ ఇంట్లో ఉన్న కోహ్లీ జెర్సీ.. కేవలం ఓ జ్ఞాపకం మాత్రమే కాదు.. వారిద్దరి మధ్య ఉన్న అనుబంధానికి, స్నేహానికి గుర్తు అని క్రికెట్ అభిమానులు అంటున్నారు.




# అదరగొట్టిన ఈషా



శ్యామలాసెంటర్ (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన కంద్రపు దుర్గాఈషా సత్తా చాటింది. కొలంబోలో జరిగిన బీడబ్ల్యూఎఫ్ శ్రీలంక జూనియర్ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ పోటీల్లో మహిళల డబుల్స్‌లో స్వర్ణం, వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకాలను సొంతం చేసుకుంది. డబుల్స్ తుదిపోరులో దుర్గాఈషా–ఇషిత జంట 21–5, 21–18తో దిల్‌ని–రనుమి మనాగె (శ్రీలంక) జోడీని ఓడించింది. సింగిల్స్ సెమీఫైనల్లో దుర్గాఈషా 17–21, 25–27తో భారత్‌కే చెందిన లక్ష్య రాజేశ్ చేతిలో ఓడింది. సెమీస్ చేరడం ద్వారా ఆమెకు కాంస్యం దక్కింది.

# వీనస్ తొలి రౌండ్లోనే.. ఓటమి



యుఎస్ ఓపెన్లో మిక్స్‌డ్ డబుల్స్ బరిలో ఉన్న అమెరికా వెటరన్ టెన్నిస్ స్టార్ వీనస్ విలియమ్స్‌కు సిన్సినాటి ఓపెన్లో చుక్కెదురైంది. శుక్రవారం మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో ఆమె 4–6, 4–6తో జెస్సికా బౌజాస్ మానెయిరో (స్పెయిన్) చేతిలో ఓడింది. పునరాగమనంలో డీసీ టోర్నీలోనూ రెండో రౌండ్లో వెనుదిరిగిన 45 ఏళ్ల వీనస్.. తర్వాత సిటీ ఓపెన్లో ప్రిక్వార్టర్స్ వరకు వెళ్లింది. "పునరాగమనంలో అన్నీ అనుకున్నట్లుగా జరగవు. గత వారం నుంచి నాలుగు మ్యాచ్‌లు ఆడా. శారీరకంగా కాస్త అలసటగా అనిపిస్తోంది. ఫిట్‌నెస్‌పై మరింత దృష్టి సారించాలి" అని వీనస్ తెలిపింది. "వీనస్‌పై నెగ్గడం పెద్ద ఘనత. ఆమెతో ఆడడమే గొప్ప గౌరవం" అని 22 ఏళ్ల బౌజాస్ పేర్కొంది. వీనస్ తొలి గ్రాండ్‌స్లామ్ గెలిచినప్పుడు బౌజాస్ పుట్టకపోవడం విశేషం. ఈసారి యుఎస్ ఓపెన్‌లో ముందుగా నిర్వహిస్తున్న మిక్స్‌డ్ డబుల్స్ ఈవెంట్లో వీనస్–రిలీ ఒపెల్కా జంటకు వైల్డ్‌కార్డు ఎంట్రీ లభించింది.

# బుమ్రా లేకున్నా మ్యాచ్‌లు గెలవడం గ్రేట్: మైకెల్ క్లార్క్

తెందూల్కర్– అండర్సన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్‌తో టీమ్‌ఇండియా అయిదు టెస్ట్‌మ్యాచ్‌లు ఆడిన విషయం తెలిసిందే. వర్క్‌లోడ్ కారణంగా బుమ్రా కేవలం మూడు టెస్ట్ మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. అయితే బుమ్రా లేకున్నా టీమ్‌ఇండియా రెండు టెస్ట్ మ్యాచుల్లో గెలిచింది. ఇదంతా భారతజట్టు బౌలింగ్ దళం గొప్పదనమని ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైకెల్ క్లార్క్ అన్నాడు. బుమ్రా గైర్హాజరీలో మహ్మద్ సిరాజ్ బౌలింగ్‌లో అద్భుతంగా రాణించాడు. ఈ సిరీస్‌లో ఏకంగా 23 వికెట్లు తీసుకున్నాడు. రెండు సార్లు అయిదు వికెట్ల ప్రదర్శన చేశాడు. అలాగే టీమ్‌ఇండియా ఈ టెస్ట్ సిరీస్‌ను 2–2తో సమం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. వర్క్‌లోడ్ నేపథ్యంలో బుమ్రా కేవలం మూడు మ్యాచ్‌లు ఆడటాన్ని కొందరు మాజీలు, క్రికెట్ అభిమానులు తప్పుబట్టారు. అయితే ఈ విషయంలో మైకెల్ క్లార్క్ బుమ్రాకు మద్దతుగా నిలిచాడు. అతడు లేకుండానే మ్యాచుల్లో గెలవడం నిజంగా అద్భుతమన్నాడు. బుమ్రా జట్టులో ఉంటే టీమ్‌ఇండియాకు అదనపు బలమని విశ్లేషించాడు. 'ఓవల్‌లో జరిగిన చివరి మ్యాచ్‌లో విజయం సాధించి టీమ్‌ఇండియా సిరీస్‌ను సమం చేసింది. ఇది నిజంగా అద్భుతం. ప్రపంచ మేటి బౌలర్‌గా పేరున్న బుమ్రా లేకుండానే టీమ్‌ఇండియా రెండు మ్యాచుల్లో విజయం సాధించింది. ఈ క్రెడిట్ అంతా భారత జట్టు బౌలింగ్ దళానికే చెందుతుంది' అని మైకెల్ క్లార్క్ ఓ పాడ్‌కాస్ట్‌లో అన్నాడు.'బుమ్రా ఏ జట్టులో ఉంటే అది అత్యుత్తమం. ఇందులో భిన్నాభిప్రాయాలు లేవు. కానీ.. అతడు లేకుండానే రెండు మ్యాచ్‌లు గెలవడం అనేది మామూలు విషయం కాదు. మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ .. బుమ్రా లేని



లోటును కనబడకుండా చేశారు. ముఖ్యంగా సిరాజ్.. ఎప్పుడైతే టీమ్ ఒత్తిడిలో ఉంటుందో.. అప్పుడు అద్భుతంగా రాణిస్తాడు. అతడు రెండో ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్ల ప్రదర్శన కూడా చేశాడు' అని క్లార్క్ ప్రశంసించాడు.

# జింబాబ్వేపై న్యూజిలాండ్ భారీ విజయం

జింబాబ్వే పర్యటనలో ఉన్న న్యూజిలాండ్ జట్టు తమ ప్రదర్శనతో అదరగొడుతోంది. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో తొమ్మిది వికెట్ల తేడాతో న్యూజిలాండ్ జట్టు.. ప్రత్యర్థిని చిత్తు చేసింది. బులవాయో వేదికగా జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లోనూ ఇన్నింగ్స్ 359 పరుగుల తేడాతో విజయం సాధించింది. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇది మూడో అతిపెద్ద విజయం కావడం గమనార్హం. అలాగే న్యూజిలాండ్ సిరీస్‌ను 2–0 తేడాతో కైవసం చేసుకుంది.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే తొలి ఇన్నింగ్స్‌లో 125 పరుగులకే కుప్పకూలింది. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన న్యూజిలాండ్ జట్టు 601/3 వద్ద తమ మొదటి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. డెవన్ కాన్వే (153), హెన్రీ నికోలస్ (150లి), రచిన్ రవీంద్ర (165లి) భారీ శతకాలతో విరుచుకుపడ్డారు. ఒకే మ్యాచ్‌లో ఈ ముగ్గురు బ్యాటర్లు 150o పరుగులు సాధించడం విశేషం.తర్వాత రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన జింబాబ్వే జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌నే పునరావృతం చేస్తూ.. కేవలం 117 పరుగులకే ఆలౌటైంది. దీంతో న్యూజిలాండ్ ఈ మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 359 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇప్పటి వరకు న్యూజిలాండ్ జట్టుకు ఇదే అతి పెద్ద విజయం. ఇంతకు ముందు 2012లో న్యూజిలాండ్, జింబాబ్వే మీద ఇన్నింగ్స్, 301 పరుగుల తేడాతో విజయం సాధించింది. ప్రస్తుతం కివీస్ జట్టు తమ రికార్డ్‌ను మెరుగు పరుచుకుంది. న్యూజిలాండ్ తరఫున తొలి మ్యాచ్ ఆడుతున్న జాకరీ ఫౌల్కర్ అద్భుతంగా రాణించాడు. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 38 పరుగులిచ్చి 4, రెండో ఇన్నింగ్స్‌లో 37 పరుగులిచ్చి 5.. మొత్తంగా 9 వికెట్లు పడగొట్టాడు.




ఇంగ్లాండ్ జట్టు ఆస్ట్రేలియా మీద 1938లో ఓవల్‌లో ఇన్నింగ్స్, 579 పరుగులతో విజయం సాధించింది. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇప్పటి వరకు ఇదే అతి పెద్ద గెలుపుగా నిలిచింది.

# యాషెస్‌లో ఆస్ట్రేలియా 5.. ఇంగ్లాండ్ 0



ఈసారి ఇంగ్లాండ్‌తో యాషెస్ సిరీస్‌ను తమ జట్టు 5–0తో క్లీన్‌స్వీప్ చేయడం ఖాయమని ఆస్ట్రేలియా దిగ్గజ ఫాస్ట్‌బౌలర్ గ్లెన్ మెక్‌గ్రాత్ అభిప్రాయపడ్డాడు. భారత్‌తో సొంతగడ్డపై జరిగిన టెస్టు సిరీస్‌లో ఇంగ్లాండ్ 2–2 డ్రాతో సరిపెట్టుకున్న నేపథ్యంలో మెక్‌గ్రాత్ ఈ మేరకు యాషెస్ ఫలితాన్ని అంచనా వేశాడు. "ఓ సిరీస్ ఫలితాన్ని ఎప్పుడో ఒకసారి మాత్రమే అంచనా వేయగలం. ఈసారి యాషెస్‌లో ఆస్ట్రేలియా 5–0తో గెలవడం కాకుండా వేరే ఫలితం నాకు కనిపించడం లేదు. మా జట్టు మీద నాకు ఎంతో నమ్మకముంది. కమిన్స్, స్టార్క్, హేజిల్‌వుడ్, లైయన్ సొంతగడ్డపై చెలరేగడానికి సిద్ధంగా ఉన్నారు. వారిని ఎదుర్కోవడం ఇంగ్లాండ్‌కు చాలా కష్టం" అని మెక్‌గ్రాత్ పేర్కొన్నాడు. చివరగా 2021–22లో ఆస్ట్రేలియా పర్యటించినపుడు ఇంగ్లాండ్ 0–4తో చిత్తయింది. రెండేళ్ల తర్వాత తమ దేశంలో జరిగిన యాషెస్ సిరీస్‌ను 2–2తో డ్రా చేసుకుంది. ఈసారి ఆస్ట్రేలియాలో జరిగే యాషెస్ నవంబరు 21న మొదలవుతుంది.

# పంత్‌ది మాస్టర్‌మైండ్.. నేనూ అలా ప్రయత్నించా: అఫ్గాన్ క్రికెటర్




రిషభ్ పంత్ మైదానంలో ఉంటే ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్. బ్యాటింగ్‌తోనే కాకుండా.. ప్రత్యర్థి ఆటగాళ్లను కవ్వించడంలోనూ నేర్పరి. అలాగే మ్యాచ్‌ను కాస్త 'డిలే' చేయాలంటే వెంటనే తన వ్యూహాలకు పదును పెట్టేస్తాడు. దిల్లీ క్యాపిటల్స్‌కు ఆడిన అఫ్గాన్ క్రికెటర్ గుల్బాదిన్ నైబ్ అయితే పంత్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. సమయం వృథా చేయడంలో తాను కూడా పంత్‌ను అనుసరించిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేసుకున్నాడు. టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో పంత్ 'మోకాలి' గాయంతో ఇబ్బందిపడగా.. అదే టోర్నీలో బంగ్లాతో పోరులో గుల్బాదిన్ 'సడెన్'గా మైదానంలో పడిపోవడం అభిమానులకు ఇప్పటికీ గుర్తుండిపోతుంది. ఆ మ్యాచ్‌లో అఫ్గాన్ విజయం సాధించడంతో.. ఆసీస్ కనీసం సెమీస్‌కు కూడా చేరుకోలేకపోయింది. "రిషభ్ పంత్ ఓ మాస్టర్ మైండ్ ప్లేయర్. అతడు అవలంబించే విధానం చాలా విభిన్నంగా ఉంటుంది. దిల్లీ క్యాపిటల్స్‌కు అతడితో కలిసి ఆడా. భారత క్రికెటర్లతో కలిసి ఆడటం, సినిమాలకు వెళ్లడం చేస్తే ఇలాంటి ఆలోచనలు (నవ్వుతూ) వస్తాయి. నేను ఫైనల్‌లో పంత్‌ను చూడగానే ఓకే .. అతడు సమయం వేస్ట్ చేస్తున్నాడని తెలిసిపోయింది. ప్రత్యర్థులు దూకుడుగా ఉండేటప్పుడు ఇలా చేయడం తప్పేమీ కాదు" అని నైబ్ వ్యాఖ్యానించాడు. ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై టీమ్‌ఇండియా గెలిచి టైటిల్‌ను ఎగరేసుకుపోయిన సంగతి తెలిసిందే.

### కోచ్ నుంచి మాకు సిగ్నల్స్

"బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌కు వర్షం కారణంగా అంతరాయం కలిగింది. తొలుత మేం డక్‌వర్త్ పద్ధతి ప్రకారం బంగ్లా కంటే వెనకబడి ఉన్నాం. కాసేపటికే ముందుకొచ్చాం. దీంతో మా కోచ్ నుంచి సిగ్నల్ వచ్చింది. ఆ విషయం వికెట్ కీపర్ నజీబుల్లా జద్రాన్‌కు చెప్పా. కానీ, అతడు సరిగ్గా వినిపించుకోలేదు. నేను స్లిప్‌లో ఉన్నా. ఇక నేనే ఏదైనా చేయాలని అనుకున్నా. అయితే, ఇలా చేయడం కూడా టీమ్‌ఇండియాకూ కలిసొచ్చింది. అది జరిగిన తర్వాత మా కోచ్ నాతో రెండు రోజులు మాట్లాడలేదు. నావైపు చూసి నవ్వేసి వెళ్లిపోయేవాడు" అని నైబ్ తెలిపాడు.

# అర్జున్ గేమ్ డ్రా



చెన్నై గ్రాండ్‌మాస్టర్స్ చెస్ టోర్నమెంట్ రెండో రౌండ్లో టాప్‌సీడ్ అర్జున్ ఇరిగేశి డ్రా చేసుకున్నాడు. శుక్రవారం జోర్డాన్ ఫారెస్ట్ (నెదర్లాండ్స్)తో అతడు పాయింట్ పంచుకున్నాడు. నిహాల్ సరీన్–అనీష్ గిరి, మురళీ కార్తికేయన్–అవాండర్ లియాంగ్ మధ్య గేమ్‌లు డ్రాగా ముగిశాయి. రాయ్ రాబ్సన్ చేతిలో విదిత్ గుజరాతి.. విన్సెంట్ కీమర్ చేతిలో ప్రణవ్ పరాజయం చవిచూశారు. 1.5 పాయింట్లతో అర్జున్ ఉమ్మడిగా రెండో స్థానంలో ఉన్నాడు. విన్సెంట్ కీమర్ (2) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఛాలెంజర్స్ విభాగంలో ఇనియన్ చేతిలో ద్రోణవల్లి హారిక ఓడిపోయింది. ల్యూక్ మెండోంకాపై అభిమన్యు పౌర్ణిక్ నెగ్గాడు. వైశాలి–అధిబన్, దీప్తాయన్–ఆర్యన్, హర్షవర్ధన్–పర్ణేష్ గేమ్‌లు డ్రా అయ్యాయి.

## రొనాల్డో హ్యాట్రిక్

వయసు మీదపడుతున్నా ఫుట్‌బాల్ సూపర్‌స్టార్ క్రిస్టియానో రొనాల్డో జోరు తగ్గట్లేదు. 40 ఏళ్ల ఈ పోర్చుగల్ స్ట్రైకర్ హ్యాట్రిక్ సాధించడంతో రియో ఏవ్‌తో స్నేహపూర్వక పోరులో అల్ నాసర్ 4–0తో ఘన విజయం సాధించింది. తొలి గోల్‌ను మహ్మద్ సిమాఖాన్ (15వ) చేయగా.. తర్వాత రొనాల్డో మాయ మొదలైంది. 44వ నిమిషంలో ప్రత్యర్థి గోల్‌పోస్టు సమీపానికి దూసుకొచ్చిన రొనాల్డో ఓ మెరుపు షాట్‌తో గోల్‌కీపర్‌ను బోల్తా కొట్టించాడు. 63వ నిమిషంలో హెడర్‌తో మరో గోల్ సాధించిన రొనాల్డో.. 68వ నిమిషంలో పెనాల్టీని లక్ష్యానికి చేర్చి హ్యాట్రిక్ అందుకున్నాడు.

# మహేశ్ సినిమాపై రాజమౌళి పోస్ట్.. హ్యాష్‌ట్యాగ్‌తో బిగ్‌హింట్..!



ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులు ఎదురుచూస్తోన్న చిత్రం ssmb29. మహేశ్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రానున్న ఈ సినిమా నుంచి నేడు అప్‌డేట్ వస్తుందని అభిమానులు ఆశించారు. వారిని ఉద్దేశించి దర్శకధీరుడు పోస్ట్ పెట్టారు. మహేశ్ ప్రీలుక్ ఫొటోను పంచుకున్నారు. దీని పూర్తి లుక్‌ను నవంబర్‌లో రివీల్ చేస్తామని చెప్పారు.

నేడు ఈ సూపర్‌స్టార్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి అప్‌డేట్ పంచుకుంటారని ఫ్యాన్స్ భావించారు. వారిని ఉద్దేశిస్తూ రాజమౌళి ప్రత్యేక పోస్ట్ పెట్టారు. “మేం ఈ సినిమా షూటింగ్‌ను ఇటీవలే ప్రారంభించాం. దీనిపై మీ అందరి ఆసక్తి చూసి ఎంతో ఆనందంగా ఉంది. ఇది చాలా భారీస్థాయిలో రానుంది. కేవలం ప్రెస్‌మీట్ పెట్టి లేదా కొన్ని ఇమేజ్‌లు విడుదల చేయడం వల్ల స్టోరీకి పూర్తిస్థాయిలో న్యాయం చేయలేము. దీన్ని భారీఎత్తున రూపొందిస్తున్నాం. నవంబర్ 2025లో మహేశ్ లుక్‌ను విడుదల చేస్తాం. గతంలో ఎప్పుడూ చూడనివిధంగా దీన్ని రూపొందిస్తున్నాం. మీరంతా సహకరిస్తారని ఆశిస్తున్నాం” అని పేర్కొన్నారు.

ఇక ఈ పోస్ట్‌కు రాజమౌళి GlobeTrotter అనే హ్యాష్ ట్యాగ్‌ను జోడించారు. అంటే ఇందులో హీరోని ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా ప్రయాణించే వ్యక్తిగా చూపించనున్నట్లు పరోక్షంగా చెప్పినట్లు తెలుస్తోంది. ఎన్నో ఏళ్ల తర్వాత ఈ సినిమా నుంచి అప్‌డేట్ వచ్చేసరికి అటు మహేశ్ అభిమానులతో పాటు ఇటు సినీ ప్రియులంతా సంబరపడుతున్నారు. దీంతో క్షణాల్లోనే ఈ హ్యాష్ ట్యాగ్ ఎక్స్‌లో ట్రెండింగ్‌లోకి వచ్చింది.

నేనూ ఎదురుచూస్తున్నా: మహేశ్ బాబు

తన పుట్టినరోజు సందర్భంగా విషెస్ చెప్పిన అభిమానులకు మహేశ్ బాబు ధన్యవాదాలు తెలిపారు. ఆయనకు విషెస్ చెప్పిన అభిమానుల నుంచి సినీ ప్రముఖుల వరకూ అందరూ ssmb29 అప్‌డేట్‌ను కోరారు. దీంతో ఆయన స్పందించారు. రాజమౌళి సినిమాలో తన లుక్ కోసం తాను కూడా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ‘మీలాగే నేను కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. నవంబర్‌లో మీతో పాటు నేను కూడా ఎంజాయ్ చేస్తా’ అంటూ పోస్ట్ పెట్టారు. ssmb29 విషయానికొస్తే.. అటవీ నేపథ్యంలో సాగే కథతో ప్రపంచాన్ని చుట్టేసే సాహస ప్రయాణంగా ఈ సినిమాని సిద్ధం చేస్తున్నారు రాజమౌళి. ఇందులో మహేశ్ మునుపెన్నడూ చేయని ఓ విభిన్నమైన పాత్రలో.. సరికొత్త లుక్‌తో ప్రేక్షకుల్ని అలరించనున్నారు. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని జక్కన్న ఆవిష్కరించబోతున్నారు. ఈ సూపర్‌స్టార్ సరసన ప్రియాంక చోప్రా నటిస్తున్నారు. ఇప్పటికే పలు షెడ్యూళ్లు పూర్తి చేసుకున్న ఈ సినిమా తదుపరి షెడ్యూల్ దక్షిణాఫ్రికాలో జరగనున్నట్లు సమాచారం.

# వైరలవుతోన్న రామ్‌చరణ్ ‘పెద్ది’..కారణమిదే!



రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న చిత్రం ‘పెద్ది’ . చరణ్ అభిమానులు ఈ సినిమా అప్‌డేట్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన కొన్ని వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

గతంలో ‘రంగస్థలం’ సినిమాతో రామ్ చరణ్ – సమంత ప్రేక్షకులను అలరించారు. ఇప్పుడు మరోసారి ఈ జోడి స్క్రీన్‌పై మెరవనున్నట్లు వార్తలు వస్తున్నాయి. పెద్ది సినిమాలో సమంత స్పెషల్ సాంగ్ చేయనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే సమంత ‘పుష్ప’లో చేసిన సాంగ్ ప్రపంచవ్యాప్తంగా ట్రెండ్ సృష్టించింది. ఇప్పుడు మరోసారి అదేతరహాలో ప్రత్యేక పాటలో కనిపించి స్టెప్పులు వేయనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాను ప్రకటించినప్పుడు ఇందులో సమంత కూడా కనిపించనున్నట్లు వార్తలు వచ్చాయి. కాగా, దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

ఇక ‘పెద్ది’లో తనకు రామ్‌చరణ్ అవకాశం ఇచ్చారని ప్రముఖ కాస్ట్యూమ్ డిజైనర్ ఎకమ్ తెలిపారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన ‘తంగలాన్’లో తన వర్క్ చూసి రామ్‌చరణ్ పెద్దిలో అవకాశం ఇచ్చినట్లు చెప్పారు. ఈ సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు . దీంతో ఈ వార్తను చరణ్ అభిమానులు షేర్ చేస్తున్నారు. మరోవైపు పెద్ది షూటింగ్ ప్రస్తుతం రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. అందులోభాగంగా రామ్‌చరణ్‌తోపాటు, ఇతర తారాగణంపై ఓ వేడుక నేపథ్యంలో సాగే సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా సెట్‌ని తీర్చిదిద్దారు. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే పీరియాడిక్ చిత్రమిది. వచ్చే ఏడాది మార్చి 27న విడుదల కానుంది.

# టాలెంట్ ఉన్నా అవకాశాలు రావు: మౌనీరాయ్



సినీ నేపథ్యం లేకపోతే ఇండస్ట్రీలో అవకాశాలు రావడం కష్టమన్నారు నటి మౌనీరాయ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. వినోద పరిశ్రమలో బయటి వ్యక్తులు ఎదుర్కొంటోన్న సవాళ్ల గురించి ప్రస్తావించారు. ప్రతిభ ఉన్నప్పటికీ అవకాశాలు రావన్నారు. వాటిని పొందడం ఎంతో కష్టమన్నారు.

“సినీ నేపథ్యం లేకపోతే మనం ఎంత పెద్ద సినిమాలో నటించినప్పటికీ ఉపయోగం ఉండదు. బయటి వ్యక్తులకు అవకాశాలు ఇవ్వరు. వీటి కోసం ఎప్పుడూ పోరాటం చేస్తూనే ఉండాలి. అందుకే నేను చిన్న ఆఫర్ వచ్చినా ఉపయోగించుకుంటాను. సినీ నేపథ్యం లేకపోయినప్పటికీ ఆడిషన్స్ నిర్వహించి వారికి కూడా అవకాశం ఇవ్వాలని ఎవరికీ అనిపించదు. నేను ఇన్ని సినిమాల్లో చేసినప్పటికీ ఇప్పటికి కూడా ఆడిషన్స్ ఇస్తూనే ఉన్నాను” అని చెప్పారు. బ్రహ్మాస్త్ర తర్వాత తనకు ఎన్నో అవకాశాలు వస్తాయని అనుకున్నట్లు తెలిపారు. కానీ, ఆ సినిమా విజయం తనకు ఛాన్సులు తీసుకురాలేదని చెప్పారు.

**బాలీవుడ్ బలహీనపడుతోంది: వివేక్ అగ్నిహోత్రి**

ఇక ఈ విషయంపై బాలీవుడ్ దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి కూడా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. కొత్త వారు పరిశ్రమకు రాకపోతే ఇండస్ట్రీ బలహీనపడుతుందన్నారు. సామాన్యులు కూడా ఇందులోకి రావాలని కోరారు. “ఇన్‌స్టాగ్రామ్‌లో బాగా ఫేమస్ అయిన వారికి అవకాశాలు ఇస్తున్నారు. వారిలో ఎక్కువమంది స్టార్ కిడ్స్ ఉంటారు. నటీనటుల పిల్లలందరూ ఇన్‌స్టా ఇన్‌ఫ్లుయెన్సర్లుగా మారుతున్నారు. అలాగే ఇన్‌ఫ్లుయెన్సర్లు స్టార్‌లుగా మారాలని కోరుకుంటున్నారు. కానీ, చిన్నచిన్న పల్లెటూర్లలో కూడా గొప్ప ప్రతిభ ఉంటుంది. వారికి అవకాశం ఇవ్వాలి” అని తెలిపారు.



# డబ్బింగ్ పూర్తిచేసిన బాలకృష్ణ

‘అఖండ 2: తాండవం’తో దసరా బరిలో సందడి చేయనున్నారు నందమూరి బాలకృష్ణ. ఆయన కథానాయకుడిగా నటించిన ఈ చిత్రాన్ని బోయపాటి శ్రీను తెరకెక్కించారు. ఎం తేజస్విని సమర్పణలో రామ్ ఆచంట, గోపీ ఆచంట సంయుక్తంగా నిర్మించారు. సంయుక్తా మేనన్ కథానాయిక. ఆది పినిశెట్టి, హర్షాలి మల్హోత్రా కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా సెప్టెంబరు 25న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే నిర్మాణానంతర పనుల్ని చకచకా పూర్తి చేసే పనిలో పడింది చిత్రబృందం. దీనిలో భాగంగా బాలకృష్ణ తన పాత్రకు సంబంధించిన డబ్బింగ్‌ను పూర్తి చేసినట్లు చిత్ర వర్గాలు శుక్రవారం ప్రకటించాయి. సీజీ వర్క్, రీ రికార్డింగ్‌తో పాటు మిగతా సాంకేతిక పనులన్నీ నెలాఖరు కల్లా పూర్తవుతాయని వెల్లడించాయి. ఇప్పటికే చెప్పిన తేదీకే సినిమా విడుదల కానున్నట్లు మరోసారి స్పష్టత ఇచ్చింది చిత్రబృందం. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న ఈ మాస్ యాక్షన్ థ్రిల్లర్‌లో బాలయ్య రెండు పాత్రల్లో అలరించనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: సి.రాంప్రసాద్, సంతోశ్ డిటాకే.



# ‘వార్ 2’ ప్రీ రిలీజ్ ఈవెంట్ డేట్ ఫిక్స్.. వేదిక ఇదే

‘వార్ 2’ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌పై సందిగ్ధత వీడింది. నిర్మాణ సంస్థ ‘సితార ఎంటర్‌టైన్‌మెంట్స్’ సోషల్ మీడియా వేదికగా గుడ్‌న్యూస్ చెప్పింది. యూసఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో ఈ నెల 10న వేడుక నిర్వహించనున్నట్టు ప్రకటించింది. ఆ రోజు సాయంత్రం 5 గంటలకు వేడుక ప్రారంభమవుతుందని తెలిపింది.హిట్ మూవీ ‘వార్’కి సీక్వెల్ కావడం, హృతిక్ రోషన్– ఎన్టీఆర్ కలిసి నటించడంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ‘యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్’లో భాగంగా రూపొందిన ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. కియారా అద్వాణీ హీరోయిన్. ఈ మూవీ ఈ నెల 14న విడుదల కానున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. ప్రీ రిలీజ్ ఈవెంట్‌పై ఇటీవల రూమర్స్ వచ్చాయి. విజయవాడలో ఈ సినిమా ఈవెంట్ నిర్వహిస్తున్నారంటూ ప్రచారం జరగ్గా టీమ్ ఖండించింది.

# జడల్... హడల్



నరకంలోకి నడిచి దాన్ని స్వర్గంగా మార్చేశాడంటూ ‘ది ప్యారడైజ్’ సినిమాలోని కథానాయకుడి పాత్రని పరిచయం చేశారు శ్రీకాంత్ ఓదెల. ఆయన దర్శకత్వంలో నాని కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రం ‘ది ప్యారడైజ్’. ఎస్.ఎల్.వి సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా నాని లుక్‌ని విడుదల చేయడంతోపాటు, ఆయన పోషిస్తున్న పాత్ర వివరాల్ని వెల్లడించింది చిత్రబృందం. లుక్‌లో రెండు జడలతో కనిపిస్తున్నారు నాని. ఇందులో ఆయన పాత్ర పేరు కూడా జడల్ అని చిత్రబృందం తెలిపింది. లుక్‌లో కత్తులు, బుల్లెట్లు, బ్లేడ్‌లతోపాటు నాని రూపం హడలెత్తించేలా ఉంది. విజయవంతమైన ‘దసరా’ తర్వాత నాని – శ్రీకాంత్ ఓదెల – సుధాకర్ చెరుకూరి కలిసి చేస్తున్న చిత్రమిది. హైదరాబాద్ – సికింద్రాబాద్ నేపథ్యంలో, ఓ పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. ఇందులో బాలీవుడ్ నటుడు రాఘవ్ జుయల్ కీలక పాత్రని పోషిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చి 26న తెలుగుతోపాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ, ఇంగ్లిష్, స్పానిష్ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: సీహెచ్ సాయి, కూర్పు: నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైన్: అవినాశ్ కొల్లా, సంగీతం: అనిరుధ్ రవిచందర్.

# ఏడాది పాటు గదిలో బంధించాడు.. ఆమిర్‌పై సోదరుడి ఆరోపణలు



బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్‌ఖాన్‌పై అతని సోదరుడు ఫైసల్ ఖాన్ సంచలన ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఏడాది పాటు ఆమిర్ తనను గదిలో బంధించాడని ఫైసల్ ఆవేదన వ్యక్తంచేశారు. కొన్నేళ్ల క్రితం తాను అనుభవించిన ఆవేదనను తాజాగా గుర్తుచేసుకున్నారు.

“నాకు మానసిక వ్యాధి వచ్చిందని, నేను పిచ్చివాడినని సమాజానికి హాని చేస్తానని ఏవోవే అన్నారు. కొన్ని విషయాల్లో నా కుటుంబానికి నేను సహకరించపోవడంతో వారు నాకు పిచ్చి అనుకున్నారు. నేను ఉచ్చులో కూరుకుపోయానని తర్వాత అర్థమైంది. దాని నుంచి ఎలా బయటపడాలో అర్థం కాలేదు. సంవత్సరం పాటు ఆమిర్ నన్ను ఒక గదిలో బంధించాడు. నా ఫోన్ లాగేసుకున్నారు. బయటకు వెళ్లనివ్వలేదు. నా గది బయట బాడీగార్డ్‌లను పెట్టారు. నాకు మందులు ఇచ్చేవారు. వారి నుంచి నా తండ్రి నన్ను కాపాడతాడని అనుకున్నాను. కానీ, ఆయన్ని ఎలా సంప్రదించాలో నాకు తెలియలేదు. నా దగ్గర ఆయన కాంటాక్ట్ నంబర్ కూడా లేదు” అని ఫైసల్ తెలిపారు. సంవత్సరం తర్వాత ఆమిర్ తనను వేరే ఇంటికి మార్చినట్లు చెప్పారు.

**‘వార్ 2’ ప్రీ రిలీజ్ ఈవెంట్ డేట్ ఫిక్స్.. వేదిక ఇదే**

ఆమిర్, ఫైసల్‌కు మధ్య ఎన్నో రోజులుగా విభేదాలు ఉన్న విషయం తెలిసిందే. ఫైసల్ దీనిపై చట్టపరమైన పోరాటం చేస్తున్నారు. తన ఆస్తి విషయంపై కోర్టును ఆశ్రయించారు. గతంలో ఆయన ఓ ఆసుపత్రిలో మానసిక ఆరోగ్యం మెరుగు కోసం ట్రీట్‌మెంట్ తీసుకున్నారు. 20 రోజుల చికిత్స అనంతరం ఆయన పూర్తిగా నార్మల్ అయినట్లు వెల్లడించారు. అయినప్పటికీ ఆమిర్ తనను బంధించాడని ఆరోపించారు.